విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 256] విజయవాడ • 3-12-1964 గురువారం [6 పేజీలు 8 పై.

శాసనసభఎదుట వైద్య విద్యార్థుల ప్రదర్శన

హైద్రాబాద్, డిసెంబరు 2

హైద్రాబాద్‌లోని జి. సి. ఐ ఎమ్ వైద్యకళాశాల విద్యార్థులు, తమకు మద్రాసు రాష్ట్రంలో వలెనే ఆరోగ్య శాఖలో ఉద్యోగార్హత కల్పించాలని కోరుతూ నేడు ఆంధ్ర శాసనసభ ఎదుట ప్రదర్శన జరిపారు. (ఎ వి)

కుష్ఠు సమస్త మహా వ్యాధులకు బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!

మా లెప్సిన్ అమోఘ ఔషధము!!! వివరములకు గ్రంథేరఘురామ గుప్త

అమర జ్యోతి పాడక్స్ మార్కాపురం. కర్నూలు జిల్లా.

"ఆంధ్ర ప్రదేశ్‌లో నేడు చట్టబద్ధమైన పరిపాలన మృగ్యం"

ఇది మంత్రుల 'ఇష్టారాజ్యం'గా ఉందని శాసనసభలో శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య ఖండన

పార్లమెంటు ముందు మూడు వేల మంది స్వర్ణకారుల ప్రదర్శన

స్వర్ణ నియంత్రణ తొలగించాలని 21 లక్షల సంతకాలతో మహజరు; పలు నగరాలలో వేలాదిమంది ఊరేగింపు

న్యూఢిల్లీ డిసెంబరు 1

వివిధ రాష్ట్రాలకు చెందిన 3 వేలమంది స్వర్ణకారులు ఎర్రకోట నుంచి ఊరేగింపుగా బయలుదేరి పార్లమెంటు వద్దకు వచ్చి లోక్‌సభ స్పీకరుకు, పార్లమెంటు సభ్యులకు తమ కోర్కెలను నివేదిస్తూ విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు. విజ్ఞప్తి పత్రంపై 21 లక్షలమందికి పైగా స్వర్ణకారులు సంతకాలు చేశారు

స్వర్ణాభరణాలను తయారుచేయటంపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను తొలగించాలని, 'స్వర్ణకళ'ను గృహ పరిశ్రమగా పరిగణించి, గృహపరిశ్రమలకు ప్రభుత్వంచేసే సహాయాలను స్వర్ణకార వృత్తికి గూడా అన్వయింపచేయాలనీ కూడా స్వర్ణకారులు తమ విజ్ఞప్తి పత్రంలో పేర్కొన్నారు.

మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, మైసూరైన రాష్ట్రాలనుండి వచ్చిన స్వర్ణకారులు నేడు పార్లమెంటు భవనం ఎదుట పెద్ద ప్రదర్శన జరిపారు.

అఖిల భారత స్వర్ణకార సంఘ పిలుపు మేరకు నలుమూలల నుండి నేడు దేశంలోని పలు ప్రాంతాలలో [illegible] కొంతమంది పార్లమెంటు సభ్యులు స్వర్ణకారుల కోర్కెలకు సమంజసమైనవని, వాటి పరిష్కారానికి కృషిచేస్తామని ప్రదర్శకులను ఉద్దేశించి ప్రసంగించారు. రాజధానిలో నేడు స్వర్ణకారులంతా హర్తాల్‌లో పాల్గొన్నారు.

లోక్‌సభకు మహజరు సమర్పణ

స్వర్ణకారుల కోర్కెలతో కూడిన ఒక మహజరును పార్లమెంటు సభ్యుడు శ్రీ యస్. యం. బెనర్జీ నేడు లోక్‌సభకు సమర్పించారు.

ఈ విజ్ఞప్తి పత్రంపై 20 లక్షలమంది స్వర్ణకారులు, మరో లక్షమంది ఇతరులు సంతకాలు చేశారని ఆయన చెప్పారు.

మద్రాసులో 3 వేలమంది స్వర్ణకారుల హర్తాళ్

పార్లమెంటు సమావేశంలో దర్పకు కానున్న బంగారు కంట్రోల్ బిల్లును నిరసనగా నేడు మద్రాసులోని స్వర్ణకారులు బంగారు కొట్లలో పనిచేసేవారు మొత్తం దాదాపు 3 వేలమంది 'హర్తాల్' లో పాల్గొన్నారు

వేటి ఉదయం స్వర్ణకారులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ రోడ్‌నుండి, రాష్ట్ర పరిధిలో అయిందవడ్డకు గొప్ప ఊరేగింపు జరిపారు బంగారు వర్తకుల ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలంను కలుసుకొని బంగారు కంట్రోల్ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతూ విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

మదురైలో నిరాహార దీక్ష

మదురై జాతీయ స్వర్ణకారులకు చెందిన 3 మంది స్వర్ణకారులు నేటిఉదయం 1 రోజు నిరాహారదీక్షను మదురై కలెక్టరు కార్యాలయం ఎదుట ప్రారంభించారు.

స్వర్ణకారుల కోర్కెలను బలపరుస్తూ, వారి ఉద్యమానికి సానుభూతిగా, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ కె. సంతానం కూడా స్వర్ణకారులతో పాటు నిరాహారదీక్ష ప్రారంభించారు. ఆయన నాయకత్వంలో పట్టణ ప్రధాన కూడలి నుండి కలెక్టరు కార్యాలయం వద్దకు 3 వేలమంది పెద్ద ఊరేగింపుగా వెళ్ళారు.

రాష్ట్ర ప్రభుత్వం మూల రూపంలో ఇచ్చే 3 వేల రూపాయలను వాయిదా పద్ధతిగానాక ఒకేమాటు ఇవ్వాలని వీరుప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు.

ఈ రోజు నిరాహారదీక్ష ప్రారంభించిన స్వర్ణకారులు రేపు తమ దీక్షను విరమించగానే మరో 10 మంది నిరాహార దీక్షను ప్రారంభిస్తారు.

కోయంబత్తూరులో 2 వేలమంది ప్రదర్శన

ప్రభుత్వ బంగారు కంట్రోల్ ఉత్తర్వులకు నిరసనగా నేడు దేశవ్యాపిత స్వర్ణకారుల ఆందోళన ఉద్యమంలో భాగంగా 2 వేలమంది స్వర్ణకారులు కోయంబత్తూరునగరవీధుల్లో గొప్ప ప్రదర్శన జరిపారు. ప్రదర్శనానంతరం స్వర్ణకారులు జిల్లా కలెక్టరు వద్దకు వెళ్ళి అన్నాయమూ, అవాంఛనీయమూ ఐన బంగారు కంట్రోల్‌ను తక్షణం రద్దుచేయాలని కోరుతూ విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

రాత్రిబొట్టు, వివాహసందర్భంలో ఉపయోగించే ఉంగరాలపైనా స్వర్ణమయిన బంగారంకో తయారుచేసే ఆభరణాన్ని కల్పించాలని స్వర్ణకారులు తమ విజ్ఞప్తి పత్రంలో కోరారు.

బంగారు, వెండి కొట్లు దాదాపు సూర్యాస్తమయ సమయంలో మూసివేయబడ్డాయి.

సేలంలో 1500 మంది స్వర్ణకారుల ప్రదర్శన

సేలం జిల్లా స్వర్ణకారుల సంఘాధ్యక్షులు శ్రీ డి. సిద్దయ్యఆచారి నాయకత్వంలో నేడు ఇక్కడ 1500 మంది స్వర్ణకారులు కలెక్టరు కార్యాలయం ఎదుట బంగారు కంట్రోలును తొలగించాలని కోరుతూ ప్రదర్శన జరిపారు.

స్వర్ణకారుల ఉద్యమానికి సానుభూతిగా సేలంజిల్లా బంగారు వ్యాపారుల సంఘం దుకాణాలను మూసివేయవలసిందిగా వ్యాపారులకు విజ్ఞప్తి చేసింది.

స్వర్ణకారుల ప్రతినిధులు జిల్లా కలెక్టరును కలుసుకొని కోర్కెలను వివరిస్తూ విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

విజయవాడలో

అఖిలభారత స్వర్ణకారులను సంఘ పిలుపు మేరకు నేడు విజయవాడలో 600 మంది స్వర్ణకారులు బంగారం కంట్రోలు ఉత్తర్వులకు నిరసన తెలుపుతూ ఊరేగింపు జరిపారు.

స్వర్ణాభరణాల తయారుచేస్తూరు14కారెట్ల బంగారంకన్నా స్వచ్ఛమైన దానిని ఉపయోగించ కూడదన్న ప్రభుత్వ ఉత్తర్వును రద్దు చేయాలని కోరుతూ స్వర్ణకారులు కలెక్టరుకు విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు పట్టణంలోని స్వర్ణకారు అందరూ నేడు 'హర్తాల్'లో పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కరువుభత్యం పెంపుదల పరిశీలన వాయిదా

న్యూఢిల్లీ, డిసెంబరు 1

కేంద్రప్రభుత్వోద్యోగుల కరువుభత్యం పెంపుదల ప్రతిపాదన పరిశీలనకుదాస్‌కమిషన్ నివేదిక అందే వరకు వాయిదా వేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది

ఈ విషయం నేడు ఉన్నత స్థాయిలో పరిశీలనకు వచ్చింది.

ఇటీవలి కాలంలో జీవనవ్యయ ప్రమాణం పదిపాయింట్లు పెరిగిన దృష్ట్యా రు 600/- వరకూ మూలవేతనం తీసుకొనే కేంద్ర ప్రభుత్వోద్యోగుల కరువుభత్యం పెంచాలని ఈ ప్రతిపాదనలు తెలుపుతున్నాయి జీవనవ్యయ ప్రమాణంలో ప్రతి పదిపాయింట్ల పెరుగుదలకూ ఉద్యోగులకు అదనపు కరువుభత్యం పెంచాలని ద్వితీయ వేతన నిర్ణాయక సంఘం ప్రతిపాదన తెలుపుతున్నది.

కరువుభత్యం సమస్యను మొత్తంగా పరిశీలిస్తామనీ, అనివేదిక అందే వర్షంతరువూ రిందేవలసినదిగా వేయమించిన దాస్ కమిషన్ అభ్యర్థనకి నిర్ణయించుకొన్నారు.

కరాచీలో విద్యార్థుల నిరవధిక సమ్మె

సమ్మెదారులపై పోలీసుల లాఠీచార్జీ; బాష్పవాయు ప్రయోగం

కరాచీ, డిసెంబరు 1

కరాచీలో సమ్మె సాగిస్తున్న విద్యార్థుల ఊరేగింపుపై పోలీసులు నేడు లాఠీచార్జీ చేసి, బాష్పవాయువు ప్రయోగించారు. అనేక మంది విద్యార్థులు గాయపడ్డారు ముగ్గురి పరిస్థితి ప్రమాదకరంగా వుంది

యూనివర్సిటీ ఆర్డినెన్స్‌ను రద్దుచేయాలని, లాఏరుపై నిర్బంధం తొలగించిన విద్యార్థి నాయకులు అలీ మమ కరీను విడుదల చేయాలని, విద్యార్థుల రుసుములు యారైతాలం తగ్గించాలని కోరుతూ విద్యార్థులు సమ్మె చేస్తున్నారు.

ఈ సమ్మె కారణంగా కరాచీలోని విద్యా సంస్థలన్నీ నేడు దాదాపు నిర్జనంగా మారాయి

ఒక స్థానిక కళాశాల ఆవరణలో పోలీసులు దుష్టబుద్ధంగా ప్రవేశించి, ఇక్కడవున్న విద్యార్థి సమూహంపై బాష్పవాయువును ప్రయోగించారనీ, లాఠీచార్జీ జరిపారనీ తెలుపుతూ అఖిలపక్ష విద్యార్థి కార్యాచరణ సంఘం ఒక ప్రకటన జారీ చేసింది.

విద్యార్థుల కోర్కెలు అంగీకరించేంతవరకు ఈసమ్మె నిరవధికం కొనసాగుతుందని ఆ ప్రకటనలో స్పష్టంచేశారు

అనంతరం ఏడుగురు విద్యార్థి నాయకులు జారీచేసిన మరొక సంయుక్త ప్రకటనలో పోలీసుల దమననీతిని తీవ్రంగా ఖండిస్తూ దీనిపై న్యాయవిచారణ జరిపించాలని డిమాండ్ చేశారు

కేరళ విద్యుత్ కార్మికుల సమ్మె

సమ్మెదార్లను ఉద్యోగాలనుండి తొలగిస్తామని రాష్ట్ర విద్యుత్ బోర్డు బెదిరింపు

తిరువనంతపురం, డిసెంబరు 1

కేరళ రాష్ట్ర విద్యుచ్ఛక్తిశాఖలో పనిచేసే యస్. యం. ఆర్. ఉద్యోగులు నేడు నిరవధిక సమ్మె ప్రారంభించారు.

విద్యుత్ ప్రాజెక్టులలోను, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోను పనిచేసే యస్. యం. ఆర్ ఉద్యోగులలో అధికభాగం నేడు సమ్మె ప్రారంభించారని, ఈ సమ్మె చట్ట వ్యతిరేకమైనదని విద్యుచ్ఛక్తిబోర్డు ప్రతినిధి ఒకరు చెప్పారు.

రాష్ట్రం మొత్తంలో 2 వేలమంది యస్. యం. ఆర్. పనివారు ఉన్నారు. వీరిని చ్ఛక్తి పనులనుండి తొలగించడానికి విద్యుచ్ఛక్తిశాఖ నిర్ణయించినట్లు తెస్పారు. అనుమతిలేకుండా పనులలోకి రాకుండా ఎగవేసిన వారిపై క్రమశిక్షణాచర్య తీసుకోబడుతుందని బెదరించారు

కేరళరాష్ట్ర విద్యుచ్ఛక్తి వర్కర్సు యూనియను ఈ సమ్మెకు పిలుపిచ్చింది. యస్. యం. ఆర్. ఉద్యోగులను శాశ్వతంచేయాలని పనివారి స్థితులను మెరుగుపర్చాలని, మంచి వేతనాలు స్కేళ్ళను నిర్ణయించాలని కార్మికులు కోరుతున్నారు.

కార్మిక సంఘ ప్రకటన

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి శాఖలో పనిచేసే ఎస్.యం ఆర్.కార్మికులందరూ ఈసమ్మెలో పాల్గొన్నారని కార్మిక సంఘం ప్రకటించింది తిరువనంతపురంలో సమ్మెలో పాల్గొంటున్న కార్మికులు విద్యుచ్ఛక్తిబోర్డు కార్యాలయం ముందు ప్రదర్శనలు జరిపారు.

పెట్రోలు ఎగుమతిచేసే దేశాల సంఘంలో ఇరాక్‌కూడా సభ్యత్వాన్ని కోరింది.

* * *

అమ్మంలో మంగళవారం ఒక లారీ ప్రమాదం జరిగి, ఒకరు దనివోయారు, నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.

పోప్‌పాల్ భారతదేశ ఆగమనం

బొంబాయి, డిసెంబరు 2

కాథలిక్ పీఠాధిపతి పోప్ పాల్ నేటి సాయంత్రం భారతదేశం చేరుకున్నారు.

బాంబ్రాక్ విమానాశ్రయంలో ప్రధానమంత్రి, ఉపరాష్ట్రపతి ప్రభృతులు ఆయన కిచ్చిన ఘన స్వాగతానికి సమాధానమిస్తూ భారతదేశంలో తాను ఉనికి తనకు ఎంతో సంతోషం కలిగిస్తూందని ఉదాత్తమైన భారతీయ ప్రజలకు తాను స్వయంగా మైత్రీ ప్రశంసలను తెలియ జేయడానికి సంతోషిస్తున్నానని అన్నాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"ఉపరాష్ట్రపతీ, ప్రధానమంత్రీ! మిమ్మలను కలుసుకున్నందుకు నేను కాలా ఆనందిస్తున్నాను మమ్మలను అహ్వానించడానికి వచ్చిన మీకూ, భారత ప్రభుత్వానికీ నా అభినందనాలు.

మైనారిటీ ఓట్లతో కాంగ్రెస్‌రాజ్యం చేస్తున్నదని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ గిరిప్రసాద్ విమర్శ

[విశాలాంధ్ర విశేషం]

హైదరాబాద్, డిసెంబరు 1

"ఆంధ్రప్రదేశ్‌లో నేడు జరుగుతున్నది చట్టబద్ధ పరిపాలన కాదు మంత్రులు తమ "యిష్టారాజ్యం"గా వ్యవహరిస్తున్నారు. జిల్లాల్లో ప్రస్తుతం ఉన్నది ప్రభుత్వ యంత్రాంగం కాదు అడుగడుగునా మంత్రుల జోక్యంతో అక్కడ వ్యక్తుల పాలన సాగుతోంది" అని నేడు శాసన సభలో అవిశ్వాస తీర్మానంపై చర్చలో ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రసంగించారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ నల్లమల గిరిప్రసాద్ మాట్లాడుతూ గత మూడు ఎన్నికలలో తాము అవిచ్ఛిన్నంగా ఎన్నుకోబడటమే ప్రజలు తమపై విశ్వాసం కల్గి ఉన్నారని చెప్పడానికి తార్కాణమని కాంగ్రెసు సభ్యులు చెబుతున్నారనీ, కాని కాంగ్రెసుకు మూడు ఎన్నికలలోను నూటికి 50 ఓట్లకన్న తక్కువే వచ్చాయనీ మైనారిటీ ఓట్లతో కాంగ్రెసు పరిపాలన చేస్తున్నదనీ అన్నారు

ఆంధ్ర మంత్రివర్గంపై ప్రతిపక్షాలు సంయుక్తంగా ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం మూడవరోజున చర్చ పొలా తీవ్ర స్థాయికి చేరింది.

పరిపాలనలో మంత్రుల జోక్యం ఎక్కువ అయిపోయిందనీ, యింయమించు వారు జిల్లాలను వ్యక్తిగతపాలన క్రింద నడిపిస్తున్నారనీ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఆనగానే ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కోపోద్రేకంతో లేచి శ్రీ వావిలాలను పట్టాలు తప్పిన బండి" అని అన్నారు. తమపై వచ్చిన ఆరోపణలను ఏ న్యాయమూర్తిద్వారా అయినా పరే విచారణ జరిపి రుజువు చేయవలసిందిగా శ్రీ బ్రహ్మానందరెడ్డి సవాలు చేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, ఆహార మంత్రి శ్రీ బిలరామరెడ్డి, ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగార్ల మధ్య దీనిపై తీవ్ర వాగ్వాదం చెలరేగింది.

ఈ వాగ్వివాదాలలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ వావిలాలపై పొకడాపు మాటలను ప్రయోగించి ఆయనను సత్తెనపల్లి గ్యాస్' అని కూడా అన్నారు.

స్పీకరు పదే పదే జోక్యం చేసుకొన్న మీదట సభలో ప్రశాంతవాతావరణం ఏర్పడింది.

శ్రీ వావిలాల ప్రసంగం

పాలక పార్టీ అనుసరిస్తున్న అక్రమాలు అవకతవక తర్కాలవల్ల ప్రజలు ఎంత అందోళన చెందుతున్నారో తెలపడమే ఈ అవిశ్వాస తీర్మానం ఉద్దేశమని శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య అన్నారు.

రాష్ట్రంలో ఆహారకొరత ఏర్పడినందున, ఆహారపంపిణీ పొరంగా వైఫల్యం చెందినందున ఆహారమంత్రి రాజీనామా ఇచ్చి ఉండవలసిందని శ్రీ వావిలాల అన్నారు. ఆహారశాఖను ముఖ్యమంత్రి నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

మంత్రివర్గం ప్రదర్శిస్తున్న ఉదాసీనత, అలక్ష్యవైఖరి ఎంతో ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నాయనీ, ఎవరకు కేంద్ర ఆహార మంత్రి నైతికతను నైతికతర్యలను అంగీకరించాడని శ్రీ వావిలాల అన్నారు.

"ఆంధ్రదేశ పరిస్థితిని పరిశీలిద్దాం. తలసరి ఆహారోత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ నాల్గవది. విద్యుత్తులో 9 అతరాష్ట్రాల విషయంలో 14 వ స్థానాలను ఆంధ్ర ఆక్రమించింది. ఇక పారిశ్రామికాభివృద్ధి విషయంమాత్రం మనది సున్న. ఆర్థిక ఇబ్బందులవల్ల గోదావరి బ్యారేజి నిర్మాణం జరగలేదు. ప్రణాళికలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. పరిశ్రమలు తూన్యం. మైనర్ ఇరిగేషన్‌కు పెద్ద మొత్తాలను కేటాయించారు. ఖర్చయితే పెట్టాడు గాని పరితం అంతగా లేదు. దీనికికారణం మనం ఎక్కడో వెదక నవసరం లేదు. బందు ప్రీతికి, అక్రమ పక్ష పాతానికి కేంద్రంగాఉన్న మంత్రి వర్గమే దీనికి బాధ్యులు" అని శ్రీ వావిలాల ఉద్ఘాటించారు.

"శ్రీ కృష్ణారెడ్డి అనే ఆయనను చీఫ్ ఇంజనీరుగా ప్రమోట్ చేయటానికి గల కారణం ఏమిటి? పబ్లిక్ వర్క్సు శాఖమంత్రి జపానుయాత్రకు గల కారణం తన బందువుల పరిశ్రమల వ్యవహారాలు చూడడానికి కాదా? శ్రీ ఎం. వి. రాజగోపాలన్ నెల్లూరు జిల్లా కలెక్టరుగా ఉండకుండా వెళ్ళిపోవడానికి గల కారణం శ్రీ ఎ. వి సుబ్బారెడ్డి. ఆయన సంబంధీకులు నిత్యా వ్యవహారాలలో జోక్యం కలుగచేసుకోవడం కాదా? ఎవ్వరన్నా ఎదైనా పనిమీద ఒక ఉద్యోగస్తుని దగ్గరకు వెళ్లితే శ్రీ వెంగళరెడ్డిగారి దగ్గరకు వెళ్ళవయ్యా అని ఆ ఉద్యోగస్తుడు అనడంలేదా? వరంగల్ జిల్లాలో శ్రీ రామచంద్రారెడ్డి రాజ్యం ఏలడం లేదా? అదే విధంగా హైదరాబాద్ జిల్లాలో డాక్టర్ చెన్నారెడ్డిగారి ఏజెంటు సంగతి ఏమిటి? అని శ్రీ వావిలాల పుంఖాను పుంఖాలుగా ప్రశ్నలు తురిపించాడు.

'సభ్య విద్యాలయాలు కూడ మద్యలేకుండా లేవు ఉస్మానియా విశ్వ విద్యాలయంలోని విధానాలను గురించి ఎన్ని విజ్ఞప్తులు చేసినప్పటికీ, ఎన్ని ప్రతినిధివర్గాలు కలుసు కున్నప్పటికీ ప్రయోజనం లేక పోయింది శ్రీ నదా శివరెడ్డి తమ వాదనినందునేనా ఇదంతా? ఆంధ్ర విశ్వవిద్యాలయ వ్యవహారాలను విచారించేందుకు ఏర్పడిన కమిటీ ఇంకా సమావేశమవ్వవలసివుంది. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో శ్రీ సంజీవరెడ్డి డాక్టరేట్ లభించిన తరువాత కొంతకాలం ఊరుకొని ఆ తరువాత ఆ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ గోవిందరాజులనాయుడును వదలించుకోటానికిగల కారణాలు ప్రభుత్వానికి మాత్రమే తెలియాలి "

'నాగార్జునసాగర్ ప్రాజెక్టు కంట్రాక్టుల విషయంలో అక్రమ పక్షపాతం, బంధుప్రీతి ఎంత పాటుకుపోయాయో వేరే చెప్పనవసరం లేదు"

"నెల్లూరులోని నజీరాబాద్‌కంపెనీకి 160 బస్సులొచ్చాయి. ఆ జిల్లాను వదలిపెట్టి కర్నూలులో బస్సుల జాతీయకరణ ఎందుకు చేసినట్టు అని ఆయన ప్రశ్నించాడు.

బ్లాకుల పునర్వ్యవస్థీకరణలోను, సమితి చైర్మన్, జిల్లాపరిషత్తుల ఎన్నికలలో ప్రభుత్వం జోక్యం తరిందక శక్యంలేనంతగా పెరిగిపోయిన్నదని ఆయన విమర్శించారు. తమపార్టీ అభ్యర్థులను నిర్లక్ష్యంచేసేందుకు ఎన్నికలను సూపర్‌వైజ్ చేసేందుకు మాత్రమే జిల్లాలను నియమిస్తున్నారని కూడ ఆయన విమర్శించారు.

హైదరాబాదు జిల్లా కలెక్టరుగా వున్న శ్రీ రత్నంను బలవంతంగా సెలవు పెట్టించి మరొకరిని కలెక్టరుగా నియమించడానికి గల కారణం చిత్తూరునుండి రవాణా అవుతున్న మంత్రిగారి బందువుల బియ్యం లారీలను పట్టడం

(మిగతా 2 వ పేజీలో)

1 కోటి రూపాయలు బూడిదలో పోసిన పన్నీరు: కర్నూలు జిల్లా బస్ జాతీయకరణకై

హైదరాబాద్, డిసెంబరు 1

కర్నూలు జిల్లాలో బస్ జాతీయకరణకు చెల్పించిన సుమారు కోటి రూపాయలు బూడిదలో పోసిన పన్నీరు చందంగా తయారైందనీ, ప్రజల సొమ్ము ఈ విధంగా నిరుపయోగం కావటం సహించరాని విషయమనీ నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు సభ్యులు విమర్శించారు

1963-64 లో కర్నూలు జిల్లాలో బస్ రవాణాను జాతీయంచేయడానికి ఉద్దేశించి అక్కడ స్థలాలను కొనడానికి రు 2 లక్షల 3 వేలు, మోటారుబండ్లుకొనడానికి 76 లక్షల 19 వేలు, డిపో నిర్మాణానికి 14 లక్షల 70 వేలు, ప్రైవేటు మోటారు యజమానులకు నష్టపరిహారంగా 5 లక్షల 27 వేలు, 1963-64 లో కర్నూలులో నియమించిన కార్మికుల వేతనాల క్రింద 9 లక్షల 33 వేలు ఖర్చుపెట్టినట్లు నేడు శాసనసభలో రవాణామంత్రి వివరించారు

అనుబంధ ప్రశ్నలకు సమాధానంయిస్తూ ఈ దిద్దుబాటలు ఇప్పుడు వ్యర్థంగా పడివున్నాయని మంత్రి తెలియజేశారు.

కర్నూలుజిల్లాలో తిరిగి ప్రభుత్వబస్సులను ప్రవేశపెట్టే విషయం రోడ్డు రవాణా కార్పొరేషన్ నిర్ణయించుకోవలసి వుంటుందని మంత్రి అన్నారు

ఈ నష్టాలు కంతకూ బాధ్యులెవరు? అని సభ్యులడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ, అది ఏకక్కరిమీద పెట్టడానికి వీలు పడదని అన్నారు.

'ప్రజలదగ్గరనుండి వసూలు రూపంలో వసూలుచేసి ఖర్చుచేసిన సుమారు కోటి రూపాయలు ఈ విధంగా వ్యర్థంగా పోవడమేనా! ఆర్ టి సి, స్వయం పరిపాలిత సంస్థ అని చెబుతూ ప్రభుత్వం తనకు సంబంధంలేనట్టు దూరుంటుందా అని సభ్యులిడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ, బస్ జాతీయకరణను ప్రభుత్వం కొత్తజిల్లాలకు విస్తరించవలయుకుందనీ ఆర్. టి. సి. ఈ విషయం చూస్తున్నదనీ మంత్రి అన్నారు.



ఈ నెల 1 న తిరువనేశ్వర్‌లో కాలధర్మం చెందిన బ్రిటిష్ రాష్ట్రపతి హోల్డేన్

ఐరాస బాకీలపై వివాదం తాత్కాలికంగా వాయిదా

సర్వసభ్య సమావేశంలో నూతనాధ్యక్షుడుగా ఘనా ప్రతినిధి ఎన్నిక

న్యూయార్క్, డిసెంబరు 1

నేడిక్కడ ప్రారంభమైన ఐక్యరాజ్యసమితి 19 వ వార్షిక సర్వసభ్య సమావేశం, ఘనా ప్రతినిధి క్వాయిసన్ పాకీని అధ్యక్షునిగా ఎన్నుకొంది. మాతనంగా స్వాతంత్ర్యాన్ని పొందిన మలావి, మాల్టా, జాంబియా దేశాల సభ్యత్వాలను అంగీకరించింది.

ప్రస్తుత సర్వసభ్య సమావేశంలో వివాదాస్పదమైన సమస్యలపై చర్చను వాయిదా వేస్తూ ఒక అంగీకారం కుదిరినట్లు ఉదాంట్ ప్రకటించారు అంటే బాకీల సమస్య ప్రస్తుతం చర్చకు రాదన్నమాట

ఐక్యరాజ్యసమితి 19 వ వార్షిక సర్వసభ్య సమావేశం నేడిక్కడ ప్రతిష్ఠంభన వాతావరణంలో ప్రారంభమయింది.

ప్రస్తుతం అధ్యక్షులైన వెనిజులా ప్రతినిధి కార్లోస్ సోజాలో డ్రిగూఎజ్ అధ్యక్షస్థానంలో అసీనులయ్యారు.

తరువాత ఆతెండా కార్యక్రమం ప్రకారం నూతన అధ్యక్షుని సమావేశం ఎన్నుకుంది.

ఘనా ప్రతినిధి అల్హెజ్క్వాయిసన్ పాకీని హర్షధ్వానాలమధ్య సమావేశం ఐక్యరాజ్య సమితి నూతన అధ్యక్షునిగా ఎన్నుకొన్నది.

నూతనంగా అధ్యక్షుడుగా ఎన్నికైన క్వాయిసన్ పాకీ ఈసందర్భంలో మాట్లాడుతూఆఫ్రికా అందాన్ని, ముఖ్యంగా ఘనా దేశాన్ని, ఇక్కడి ఆఫ్రికా ప్రజలను, తనను అధ్యక్షునిగా ఎన్నుకొనుటద్వారా ఐక్యరాజ్యసమితి ఘనంగా గౌరవించినట్లుగా పేర్కొన్నాడు.

తరువాత నూతనంగా స్వాతంత్ర్యాన్ని పొందిన మాల్టా, మలావి, జాంబియాదేశాలను హర్షధ్వానాల మధ్య బదాసలో సభ్యదేశాలుగా జేర్చుకోవటం జరిగింది.

తరువాత సమావేశాన్ని రేపటికి వాయిదా వేశారు.

రేపటి సమావేశంలో సర్వసభ్యసమావేశం ముందున్న సమస్యలపై సాధారణ చర్చలు ప్రారంభమవుతాయి

నేటి సమావేశం ప్రతిష్ఠంభన, సంకోచ వాతావరణంలో ప్రారంభమయింది.

రష్యాయొక్క, మరో ఆరు రాజ్యాల యొక్క, ఓటింగుహక్కుల్ని రద్దుచేయాలని అమెరికా ప్రయత్నంచేస్తూవుంది.

ఈ వివాదంపై తలెత్తిన వ్యతిరేక భావాల వల్ల ఐక్యరాజ్యసమితి పూర్తిగా బలహీనపడుతుందేమోనని చాలామంది ప్రతినిధులు భయపడుతున్నారు

అమెరికా, రష్యా విదేశాంగమంత్రులమధ్య ఇక్కడ నిన్న జరిగిన చర్చలు అసంపూర్తిగానే జరిగినవని ఒక పరిష్కారం ఏదీ కుదరలేదని నిన్న ఇరువర్గాలవారు పేర్కొనటం జరిగింది.

ఇవాని యిందుకు తీవ్రంగా ప్రయత్నాలు తెరవెనుక జరుగుతున్నాయని తెలుస్తున్నది. ఆ కారణంగా మొదటిరోజు జనరల్ అసెంబ్లీ చర్చలలో ఈ వివాదం పై రగడ జరగకపోవచ్చునని భావిస్తున్నారు.

సర్వసభ్యసమావేశ కార్యక్రమాన్ని ముఖ్య

(మిగతా 6 వ పేజీలో)

విశాలాంధ్ర డైరీలు

ఈసారి సరికొత్తమోడల్

పర్సులో డైరీ ఏర్పాటు కలదు

డిసెంబరు 2 వ వారంలో

వెలువడతాయి

టేబుల్ డైరీ రు. 2-80 పై.

పోకెట్ డైరీ రు. 1-40 పై.

25% అడ్వాన్సు పంపినవారికి రిజర్వు చేయబడును.

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ - 4.

విశాలాంధ్ర బుక్ హౌస్, సుల్తాన్ బజారు, హైదరాబాద్.

విశాలాంధ్ర

మూల విధానాలనే బలహీనపరచే ధోరణి

భారతదేశం అణుబాంబు తయారు చేసుకోవలెనా, కూడదా అనే సమస్యపైన, ముఖ్యమైన తదితర వైదేశిక సమస్యలపైన ప్రధాని శాస్త్రి, తదితరులు, పదే పదే చేసే ప్రకటనలలో, మూల విధానాలను స్థూలంగా పునరుద్ఘాటిస్తూనే, ఆ విధానాలలోని జవసత్వాలను బలహీనపరచే ధోరణి వ్యక్తమౌతున్నది.

గుంటూరులో జరిగిన అఖిల భారత కాంగ్రెసు కమిటీ సమావేశం నాటినుండి నేటివరకు అణుబాంబును భారతదేశం తయారు చేయాలనే వారి వాదనను నిశితంగా విమర్శిస్తూ ప్రధాని శాస్త్రి అనేక సందర్భాలలో ప్రసంగించారు.

కాని అదేసమస్యపై ఇటీవల లోక్ సభలో ప్రధాని చేసిన ప్రసంగధోరణి మరోవిధంగా ఉంది. ఏప్రభుత్వమూ, ఏ సమస్యపైనా, ఎల్లప్పుడూ ఒకే మార్పులేని విధానాన్ని అనుసరిస్తూ ఉండలేదు అనే సాధారణ సూత్రాన్ని ఉద్ఘాటిస్తూ, సాంప్రదాయక ఆయుధాలకు అణ్వాయుధసాధనాలను జత చేర్చాలనే ఫ్రాంక్ ఆంధోనీ సూచన పరిశీలించదగిందే నన్నారు.

మితవాదపక్షపు కీ ప్రకటన వర ప్రసాదమైంది. ఈ రోజు కాకపోతే రేపైనా, భారతదేశం అణుబాంబు తయారీకి పూనుకోక తప్పదనే విధంగా, మితవాదపక్షపు, వారి పత్రికలు ప్రచారం ప్రారంభించాయి

భారత సైన్యాధికారుల సమావేశంలో రక్షణ మంత్రి చవాన్ ప్రసంగిస్తూ చైనా అణుబాంబు ప్రయోగ ఫలితాలను, సైనిక దృష్ట్యా జాగ్రత్తగా అంచనా వేయవలసి ఉంటుందని అనటంకూడా, ఈ సమస్యపై అనిర్దిష్ట పరిస్థితి కొనసాగటానికే తోడ్పడుతున్నది.

భారతదేశరక్షణ శక్తిని బలపరుచుకోవాలనే విషయంలో ఎట్టి సందేహమూలేదు. కాబట్టి అణుబాంబులను తయారుచేసు కొన్నందున రక్షణశక్తి పెరుగు తుందనే వాదన పూర్తిగా భ్రమ.

అణుబాంబు రక్షణ సాధనకాదు. కేవలంమానవ విధ్వంససాధన అంతర్జాతీయరాజకీయాలలో సైనికబలాన్ని పెంచుకోవటంద్వారా ప్రాబల్యంపెంపు చేసుకోవాలనే కాంక్షతోనే ప్రాన్సు, చైనాలు మాస్కో అణ్వస్త్ర పాక్షిక నిషేధ ఒప్పందానికి విరుద్ధంగా అణుబాంబులతయారీకి పూనుకుంటున్నాయి. భారతదేశం కూడా అదే పోటీలో దిగాలనటం. దేశరక్షణ పేరుతో భారత తటస్థ విదేశాంగ విధానాన్ని బలహీనపరచటమే అవుతుంది భారతదేశం నంతకం చేసిన మాస్కో అణ్వస్త్ర పాక్షిక ఒప్పందానికివిరుద్ధం ఇతరులు తప్పుచేశారు గనక, మనమూ అదేపని చేద్దామనే ధోరణికి చిహ్నం ఆ చర్యవల్ల భారత ఆర్థిక వ్యవస్థకు తీవ్రమైన విఘాతమూ కలుగుతుంది.

ఈ అంశాన్ని ఎట్టి అనుమానాలకు అవకాశంలేకుండా, ప్రధాన మంత్రి, రక్షణమంత్రివంటివారు ప్రకటించవలసి ఉంది. అలాకాక సందిగ్ధ ప్రకటనలు చేయటం, మినహాయింపులతో మాట్లాడడం అత్యంతప్రమాదకరం. ఈబలహీనతను అవకాశంగా తీసుకొనే మితవాద అభివృద్ధినిరోధక శక్తులు, తటస్థ వైదేశిక విధానంపై తమ దాడిని తీవ్రతరం చేస్తున్నారు.

బంగాళాఖాతంలో చైనా సబ్మెరైన్లు ప్రవేశించాయనే వార్త అసత్యమని ఈ సంవత్సరం అక్టోబరు 1 వ తేదీ నుండి చైనా విమానాలు భారత పరిహద్దుల ఉల్లంఘన చేయలేదని, రక్షణ మంత్రి చవాన్ పార్లమెంటులో స్పష్టంగా ప్రకటించినప్పటికీ, ఆ సమస్యపై కొందరు సభ్యులు అదేపనిగా ప్రశ్నలు వేయటానికి కూడా ప్రభుత్వ మెతకతనమే కారణం.

భారత-చైనా పరిహద్దువివాదంపై కొలంబో సూచనల ప్రాతిపదికపై చర్చలు ప్రారంభించడానికి, భారతప్రభుత్వం సిద్ధంగాఉంది. కాని చైనా మాత్రం అందుకు సిద్ధపడలేదు. ఫలితంగా ఈ సమస్యపై ప్రచ్ఛన్న యుద్ధవాతావరణం కొనసాగుతూనే ఉంది.

ఈ విషయంలో చైనా మొండి వైఖరిని అవలంబిస్తున్నదనే విషయంలో సందేహం లేదు కాగా అందుకు ప్రతిగా భారతదేశం తన మూల విధానాల జవసత్వాలను బలహీనపరచటం గాని, అణుబాంబు తయారీ పోటీకై యత్నించడంగాని భారతదేశానికే హానికరం.

భారత రక్షణ బలగాలకు సబ్మెరీన్లను సంపాదించే విషయమై సోవియటు, బ్రిటన్లతో భారత ప్రభుత్వం రాయబారాలు జరుపుతున్నది. రెండు దేశాలనుండి మనకు వాగ్దానాలున్నాయని. ఏది మనకు లాభకరమో ఆలోచించనిమీదట ఈ సమస్యపై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని రక్షణమంత్రి చవాన్ లోక్ సభలో అన్నారు.

కాని వాస్తవంఅదికాదు.

అత్యాధునికమైన సబ్మెరీన్ల నిర్మాణానికి తాను తోడ్పడగలనని సోవియట్ యూనియన్ భారత ప్రభుత్వానికి తెలియజేసింది. క్రిందటి సారి చవాన్ మాస్కో వెళ్ళినప్పుడే ఈ వాగ్దానం జరిగింది. ఆ సమ్మతి, కృశ్చేవ్ పదవి విరమణానంతరం, తిరిగి దౌత్య వర్గాల ద్వారా ఈ వాగ్దానం పునరుద్ఘాటింపబడ్డదికూడా. ఇదా భారత ప్రభుత్వం ఆ విషయమై ఎట్టి నిర్ణయమూ చేయక పాతరకపు సబ్మెరీన్లను మాత్రమే ఇవ్వగలనన్న బ్రిటన్ వైపే అర్రులు చాపసాగింది. చవాన్ ఇటీవల బ్రిటన్ వెళ్ళివచ్చాడు. "భవిష్యత్తులో భారత ప్రభుత్వం అవలంబించనున్న రక్షణ విధానాలన్నిటినీ" చవాన్ బ్రిటిష్ ప్రభుత్వానికి వివరించారట విజ్ఞాని కిట్టి వివరణ ను, ఒక సర్వస్వతంత్ర దేశపు రక్షణమంత్రి ఇవ్వవలసిన అవసరమే లేదు

ఇంత చేసినా భారత అవసరాలను పరిశీలిస్తామనేమాట మినహా, సబ్మెరీన్ల విషయంలో బ్రిటిష్ ప్రభుత్వం స్పష్టంగా ఏమీచెప్పలేదు.

బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాలు సామ్రాజ్యవాద దేశాలు అయితే సహాయం పేరుతో, తమ పెత్తనాన్ని ఇతర దేశాలపై విధించటం వారి మూలస్వభావం ఈ అంశం అనేక సందర్భాలలో వ్యక్తమైంది.

ఐనప్పటికీ, బ్రిటన్, సోవియట్ దేశాలను రెంటినీ ఒకే గాటిన గట్టి చవాన్ మాట్లాడటం పూర్తిగా అనుచితం. తుక్కు సబ్మెరీన్లను ఇచ్చే విషయం ఆలోచిస్తామని మాట మాత్రం ఇచ్చిన బ్రిటన్ పై ఆశతో, ఆధునిక సబ్మెరీన్లను నిర్మించి పెడతామనే సోవియట్ వాగ్దానాన్ని, అంగీకరించకుండా కాలయాపన చేయటం, దేశరక్షణపట్ల శ్రద్ధగల ఏ ప్రభుత్వమైనా చేయవలసిన పనేనా?

దేశరక్షణ పాటవాన్ని పెంపు చేసుకునే శ్రద్ధఉన్న ఏ ప్రభుత్వమూ ఇటి జాప్యం చేయదాదు.

సోవియట్ ఇస్తానన్న సహాయం అంతా స్వీకరిస్తే అంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాదులకు ఎక్కడకోపం వస్తుందోననే భయమే భారత ప్రభుత్వాన్ని వేధిస్తున్నది. రక్షణ మంత్రి ఎంత దాచిపెట్టినా, ఇది దాగని సత్యం.

ఈ వైఖరి తటస్థ విధానానికి అనుగుణంకాదు. తటస్థ విధానానికి సరింతగా జవసత్వాలను చేకూర్చే పద్ధతికాదు. ఉన్న జవసత్వాలను కూడా ఉడిగిపోయేటట్లు చేసే విధానం.

ప్రధాని శాస్త్రి తిరిగి బ్రిటన్ సందర్శిస్తున్నారు. సబ్మెరీన్ల సమస్య, తదితర సమస్యలు తప్పక ఈ సందర్భంలో చర్చకు వస్తాయి ఇంతవరకూ అవలంబిస్తున్న నిరవ వైఖరినే శ్రీ శాస్త్రి ఈ సందర్భంలో కూడా అవలంబించినట్లయితే అది ఎంతో అప్రతిష్ఠాకరం. అలా జరగరాదని కోరుతున్నాము.

టిబెట్ సమస్య ఐక్యరాజ్య సమితిలో ప్రస్తావనకువచ్చినట్లయితే, మానవ హక్కులకు అక్కడ భంగం కలుగుతున్నదనే విషయాన్ని భారత ప్రభుత్వం బలపరుస్తుందని రాజ్యసభలో ప్రధాని శాస్త్రి ప్రకటించటం పూర్తిగా ఆత్యంతరకరం. టిబెట్ సమస్యపై ప్రధాని నెహ్రూ రూపొందించిన విధానాని కిది పూర్తి విరుద్ధం.

టిబెట్ చైనాదేశంలో అంతర్భాగమని భారతదేశం ఏనాడో అంగీకరించింది. ఒక దేశం అంతరంగిక విషయాలలో జోక్యం కలిగించుకోవడం భారతప్రభుత్వ విధానం కాదు. పంచశీల మూలసూత్రాలకు అది విరుద్ధం. మితవాద అభివృద్ధి నిరోధక శక్తులు టిబెట్ సమస్యను బరానలో ప్రస్తావించాలంటూ ఎంత గగ్గోలు పెట్టినప్పటికీ నెహ్రూ ఆ వత్తిడిని గట్టిగా ప్రతిఘటించి, పంచశీల సూత్రాలకు గట్టిగా కట్టుబడి లోగడనిలబడి ఉన్న విషయం అందరికీ తెలుసు.

అలాంటి ఆ వైఖరిని ప్రధాని శాస్త్రి నేడు విడనాడటం, పైపెచ్చు, వెనుకటి విధానానికి ఈ వైఖరి అనుగుణమేనని వితండవాదం చేయటంపూర్తిగా అత్యంతరకరం నెహ్రూ విధానాలను కొనసాగిస్తున్నాననే పేరుతో ఆవిధానాలనుబలహీనపరచే ధోరణి, కీడి చిహ్నం.

ఈ వైఖరిని తీవ్రంగా విరసించవలసి ఉంటుంది. తటస్థ విధానాన్ని క్రియాశీల దృష్టితో అమలుజరపటం గాక, ఏదో మొక్కుబడిగా అనుసరించే తత్వానికిది చిహ్నం మితవాదవర్గాల వత్తిడికి లొంగి, తటస్థ విధానాన్ని బలహీనపరచే ధోరణికిది తార్కాణం.

సామ్రాజ్యవాద దుర్యర్యలను నిశితంగా విమర్శించవలసిన సందర్భాలలో అలా విమర్శించక పోవటం, సామ్రాజ్యవాదుల దురాక్రమణను అందుకు ప్రజల ప్రతిఘటనను రెంటినీ ఒకే విధంగా చిత్రించటం, ఇటీవల భారత ప్రభుత్వ విధానాలలో ఒక లక్షణంగా రూపొందుతోంది.

కాంగో, వియత్నాం, మలేషియా వంటి సమస్యలన్నింటిపైనా ఏదో విధంగా ఉద్రిక్తత ఏర్పడరాదనే, సాధారణ వాంఛను భారతప్రభుత్వం వ్యక్తంచేస్తున్నదనేతప్ప పై సందర్భాలన్నింటిలోనూ, అంగ్లో, అమెరికన్ సామ్రాజ్యవాదుల దురాక్రమణ జరగటమూ, కాంగో, వియత్నాం, మలేషియా ప్రజలు తమ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవటమూ, ఆ దేశాల ప్రజల ప్రతిఘటనకు తగిన సానుభూతి ప్రదర్శించటం ఇటీవల భారత ప్రభుత్వ విధానాలలో ఒక లక్షణంగా రూపొందుతోంది.

కాంగో, వియత్నాం, మలేషియా వంటి సమస్యలన్నింటిపైనా ఏదో విధంగా ఉద్రిక్తత ఏర్పడరాదనే, సాధారణ వాంఛను భారతప్రభుత్వం వ్యక్తంచేస్తున్నదనేతప్ప పై సందర్భాలన్నింటిలోనూ, అంగ్లో, అమెరికన్ సామ్రాజ్యవాదుల దురాక్రమణ జరగటమూ, కాంగో, వియత్నాం, మలేషియా ప్రజలు తమ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవటమూ, ఆ దేశాల ప్రజల ప్రతిఘటనకు తగిన సానుభూతి ప్రదర్శించటం ఇటీవల భారత ప్రభుత్వ విధానాలలో ఒక లక్షణంగా రూపొందుతోంది.

ఈ అంశాన్ని ఎట్టి అనుమానాలకు అవకాశంలేకుండా, ప్రధాన మంత్రి, రక్షణమంత్రివంటివారు ప్రకటించవలసి ఉంది. అలాకాక సందిగ్ధ ప్రకటనలు చేయటం, మినహాయింపులతో మాట్లాడడం అత్యంతప్రమాదకరం. ఈబలహీనతను అవకాశంగా తీసుకొనే మితవాద అభివృద్ధినిరోధక శక్తులు, తటస్థ వైదేశిక విధానంపై తమ దాడిని తీవ్రతరం చేస్తున్నారు.

నాగార్జున అవతరణ ప్రథమ వార్షికోత్సవం

కొహిమా, డిసెంబరు 1

నాగా రాష్ట్ర అవతరణ ప్రథమ వార్షికోత్సవం నేడిక్కడ వైభవోపేతంగా జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ షిలూ అవో కోహిమాలో జాతీయ పతాకను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా హాజరైన ప్రజానీకాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, శాంతి ఒప్పందాలను పూర్తిగా అనుసరించే విధంగాను, రాష్ట్రంలో తక్షణమే శాంతియుత పరిస్థితులు నెలకొనేవిధంగాను చూడాలని అజ్ఞాత నాగాప్రజలకు, నాగారాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తిచేశారు. శాంతికోసం కృషి చేయడానికి పోరాటత్వంతోను, సహనంతోను ఐక్యంగా కృషిచేయాలని ఆయన ఉద్బోధించారు.

కోహిమాలోని పెరేడ్‌గ్రౌండ్‌లో జరిగిన ఈ ఉత్సవానికి శాంతి యాత్రాదళ సభ్యులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్, మైథిలీస్కాట్, అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా హాజరయ్యారు.

శ్రీ షిలూఅవో తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"స్వాతంత్ర్య సమస్యపై నాగా భూమి ప్రజలు గత పది సంవత్సరాలుగా కష్టాలను భరించారు. అజ్ఞాతనాగాప్రజలు తమ కాలాన్ని వృధాచేయకుండా ఇంగితజ్ఞానం ప్రదర్శించవలసిన సమయం అసన్నమైంది. నాగారాష్ట్రం భారత యూనియన్‌లో అంతర్భాగంగా రాజకీయ పరిష్కారం జరగడానికి కేంద్రప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని వారు వినియోగించుకోవాలి. నాగాభూమి ప్రజలు ఇప్పటికి అనుభవించిన కష్టాలుదాటు, రాబు ఇకనెంతమాత్రం అదనపు కష్టాలను క్లేశాలను సహించరు"

శాంతి యాత్రాదళం వచ్చి నాయకులు గమని భారతదేశం ఏనాడో అంగీకరించింది. ఒక దేశం అంతరంగిక విషయాలలో జోక్యం కలిగించుకోవడం భారతప్రభుత్వ విధానం కాదు. పంచశీల మూలసూత్రాలకు అది విరుద్ధం. మితవాద అభివృద్ధి నిరోధక శక్తులు టిబెట్ సమస్యను బరానలో ప్రస్తావించాలంటూ ఎంత గగ్గోలు పెట్టినప్పటికీ నెహ్రూ ఆ వత్తిడిని గట్టిగా ప్రతిఘటించి, పంచశీల సూత్రాలకు గట్టిగా కట్టుబడి లోగడనిలబడి ఉన్న విషయం అందరికీ తెలుసు.

అలాంటి ఆ వైఖరిని ప్రధాని శాస్త్రి నేడు విడనాడటం, పైపెచ్చు, వెనుకటి విధానానికి ఈ వైఖరి అనుగుణమేనని వితండవాదం చేయటంపూర్తిగా అత్యంతరకరం నెహ్రూ విధానాలను కొనసాగిస్తున్నాననే పేరుతో ఆవిధానాలనుబలహీనపరచే ధోరణి, కీడి చిహ్నం.

ఈ వైఖరిని తీవ్రంగా విరసించవలసి ఉంటుంది. తటస్థ విధానాన్ని క్రియాశీల దృష్టితో అమలుజరపటం గాక, ఏదో మొక్కుబడిగా అనుసరించే తత్వానికిది చిహ్నం మితవాదవర్గాల వత్తిడికి లొంగి, తటస్థ విధానాన్ని బలహీనపరచే ధోరణికిది తార్కాణం.

సామ్రాజ్యవాద దుర్యర్యలను నిశితంగా విమర్శించవలసిన సందర్భాలలో అలా విమర్శించక పోవటం, సామ్రాజ్యవాదుల దురాక్రమణను అందుకు ప్రజల ప్రతిఘటనను రెంటినీ ఒకే విధంగా చిత్రించటం, ఇటీవల భారత ప్రభుత్వ విధానాలలో ఒక లక్షణంగా రూపొందుతోంది.

కాంగో, వియత్నాం, మలేషియా వంటి సమస్యలన్నింటిపైనా ఏదో విధంగా ఉద్రిక్తత ఏర్పడరాదనే, సాధారణ వాంఛను భారతప్రభుత్వం వ్యక్తంచేస్తున్నదనేతప్ప పై సందర్భాలన్నింటిలోనూ, అంగ్లో, అమెరికన్ సామ్రాజ్యవాదుల దురాక్రమణ జరగటమూ, కాంగో, వియత్నాం, మలేషియా ప్రజలు తమ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవటమూ, ఆ దేశాల ప్రజల ప్రతిఘటనకు తగిన సానుభూతి ప్రదర్శించటం ఇటీవల భారత ప్రభుత్వ విధానాలలో ఒక లక్షణంగా రూపొందుతోంది.

ఈ అంశాన్ని ఎట్టి అనుమానాలకు అవకాశంలేకుండా, ప్రధాన మంత్రి, రక్షణమంత్రివంటివారు ప్రకటించవలసి ఉంది. అలాకాక సందిగ్ధ ప్రకటనలు చేయటం, మినహాయింపులతో మాట్లాడడం అత్యంతప్రమాదకరం. ఈబలహీనతను అవకాశంగా తీసుకొనే మితవాద అభివృద్ధినిరోధక శక్తులు, తటస్థ వైదేశిక విధానంపై తమ దాడిని తీవ్రతరం చేస్తున్నారు.

బంగాళాఖాతంలో చైనా సబ్మెరైన్లు ప్రవేశించాయనే వార్త అసత్యమని ఈ సంవత్సరం అక్టోబరు 1 వ తేదీ నుండి చైనా విమానాలు భారత పరిహద్దుల ఉల్లంఘన చేయలేదని, రక్షణ మంత్రి చవాన్ పార్లమెంటులో స్పష్టంగా ప్రకటించినప్పటికీ, ఆ సమస్యపై కొందరు సభ్యులు అదేపనిగా ప్రశ్నలు వేయటానికి కూడా ప్రభుత్వ మెతకతనమే కారణం.

భారత-చైనా పరిహద్దువివాదంపై కొలంబో సూచనల ప్రాతిపదికపై చర్చలు ప్రారంభించడానికి, భారతప్రభుత్వం సిద్ధంగాఉంది. కాని చైనా మాత్రం అందుకు సిద్ధపడలేదు. ఫలితంగా ఈ సమస్యపై ప్రచ్ఛన్న యుద్ధవాతావరణం కొనసాగుతూనే ఉంది.

ఈ విషయంలో చైనా మొండి వైఖరిని అవలంబిస్తున్నదనే విషయంలో సందేహం లేదు కాగా అందుకు ప్రతిగా భారతదేశం తన మూల విధానాల జవసత్వాలను బలహీనపరచటం గాని, అణుబాంబు తయారీ పోటీకై యత్నించడంగాని భారతదేశానికే హానికరం.

భారత రక్షణ బలగాలకు సబ్మెరీన్లను సంపాదించే విషయమై సోవియటు, బ్రిటన్లతో భారత ప్రభుత్వం రాయబారాలు జరుపుతున్నది. రెండు దేశాలనుండి మనకు వాగ్దానాలున్నాయని. ఏది మనకు లాభకరమో ఆలోచించనిమీదట ఈ సమస్యపై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని రక్షణమంత్రి చవాన్ లోక్ సభలో అన్నారు.

కాని వాస్తవంఅదికాదు.

అత్యాధునికమైన సబ్మెరీన్ల నిర్మాణానికి తాను తోడ్పడగలనని సోవియట్ యూనియన్ భారత ప్రభుత్వానికి తెలియజేసింది. క్రిందటి సారి చవాన్ మాస్కో వెళ్ళినప్పుడే ఈ వాగ్దానం జరిగింది. ఆ సమ్మతి, కృశ్చేవ్ పదవి విరమణానంతరం, తిరిగి దౌత్య వర్గాల ద్వారా ఈ వాగ్దానం పునరుద్ఘాటింపబడ్డదికూడా. ఇదా భారత ప్రభుత్వం ఆ విషయమై ఎట్టి నిర్ణయమూ చేయక పాతరకపు సబ్మెరీన్లను మాత్రమే ఇవ్వగలనన్న బ్రిటన్ వైపే అర్రులు చాపసాగింది. చవాన్ ఇటీవల బ్రిటన్ వెళ్ళివచ్చాడు. "భవిష్యత్తులో భారత ప్రభుత్వం అవలంబించనున్న రక్షణ విధానాలన్నిటినీ" చవాన్ బ్రిటిష్ ప్రభుత్వానికి వివరించారట విజ్ఞాని కిట్టి వివరణ ను, ఒక సర్వస్వతంత్ర దేశపు రక్షణమంత్రి ఇవ్వవలసిన అవసరమే లేదు

ఇంత చేసినా భారత అవసరాలను పరిశీలిస్తామనేమాట మినహా, సబ్మెరీన్ల విషయంలో బ్రిటిష్ ప్రభుత్వం స్పష్టంగా ఏమీచెప్పలేదు.

బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాలు సామ్రాజ్యవాద దేశాలు అయితే సహాయం పేరుతో, తమ పెత్తనాన్ని ఇతర దేశాలపై విధించటం వారి మూలస్వభావం ఈ అంశం అనేక సందర్భాలలో వ్యక్తమైంది.

ఐనప్పటికీ, బ్రిటన్, సోవియట్ దేశాలను రెంటినీ ఒకే గాటిన గట్టి చవాన్ మాట్లాడటం పూర్తిగా అనుచితం. తుక్కు సబ్మెరీన్లను ఇచ్చే విషయం ఆలోచిస్తామని మాట మాత్రం ఇచ్చిన బ్రిటన్ పై ఆశతో, ఆధునిక సబ్మెరీన్లను నిర్మించి పెడతామనే సోవియట్ వాగ్దానాన్ని, అంగీకరించకుండా కాలయాపన చేయటం, దేశరక్షణపట్ల శ్రద్ధగల ఏ ప్రభుత్వమైనా చేయవలసిన పనేనా?

దేశరక్షణ పాటవాన్ని పెంపు చేసుకునే శ్రద్ధఉన్న ఏ ప్రభుత్వమూ ఇటి జాప్యం చేయదాదు.

సోవియట్ ఇస్తానన్న సహాయం అంతా స్వీకరిస్తే అంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాదులకు ఎక్కడకోపం వస్తుందోననే భయమే భారత ప్రభుత్వాన్ని వేధిస్తున్నది. రక్షణ మంత్రి ఎంత దాచిపెట్టినా, ఇది దాగని సత్యం.

ఈ వైఖరి తటస్థ విధానానికి అనుగుణంకాదు. తటస్థ విధానానికి సరింతగా జవసత్వాలను చేకూర్చే పద్ధతికాదు. ఉన్న జవసత్వాలను కూడా ఉడిగిపోయేటట్లు చేసే విధానం.

ప్రధాని శాస్త్రి తిరిగి బ్రిటన్ సందర్శిస్తున్నారు. సబ్మెరీన్ల సమస్య, తదితర సమస్యలు తప్పక ఈ సందర్భంలో చర్చకు వస్తాయి ఇంతవరకూ అవలంబిస్తున్న నిరవ వైఖరినే శ్రీ శాస్త్రి ఈ సందర్భంలో కూడా అవలంబించినట్లయితే అది ఎంతో అప్రతిష్ఠాకరం. అలా జరగరాదని కోరుతున్నాము.

టిబెట్ సమస్య ఐక్యరాజ్య సమితిలో ప్రస్తావనకువచ్చినట్లయితే, మానవ హక్కులకు అక్కడ భంగం కలుగుతున్నదనే విషయాన్ని భారత ప్రభుత్వం బలపరుస్తుందని రాజ్యసభలో ప్రధాని శాస్త్రి ప్రకటించటం పూర్తిగా అత్యంతరకరం. టిబెట్ సమస్యపై ప్రధాని నెహ్రూ రూపొందించిన విధానాని కిది పూర్తి విరుద్ధం.

టిబెట్ చైనాదేశంలో అంతర్భాగమని భారతదేశం ఏనాడో అంగీకరించింది. ఒక దేశం అంతరంగిక విషయాలలో జోక్యం కలిగించుకోవడం భారతప్రభుత్వ విధానం కాదు. పంచశీల మూలసూత్రాలకు అది విరుద్ధం. మితవాద అభివృద్ధి నిరోధక శక్తులు టిబెట్ సమస్యను బరానలో ప్రస్తావించాలంటూ ఎంత గగ్గోలు పెట్టినప్పటికీ నెహ్రూ ఆ వత్తిడిని గట్టిగా ప్రతిఘటించి, పంచశీల సూత్రాలకు గట్టిగా కట్టుబడి లోగడనిలబడి ఉన్న విషయం అందరికీ తెలుసు.

అలాంటి ఆ వైఖరిని ప్రధాని శాస్త్రి నేడు విడనాడటం, పైపెచ్చు, వెనుకటి విధానానికి ఈ వైఖరి అనుగుణమేనని వితండవాదం చేయటంపూర్తిగా అత్యంతరకరం నెహ్రూ విధానాలను కొనసాగిస్తున్నాననే పేరుతో ఆవిధానాలనుబలహీనపరచే ధోరణి, కీడి చిహ్నం.

ఈ వైఖరిని తీవ్రంగా విరసించవలసి ఉంటుంది. తటస్థ విధానాన్ని క్రియాశీల దృష్టితో అమలుజరపటం గాక, ఏదో మొక్కుబడిగా అనుసరించే తత్వానికిది చిహ్నం మితవాదవర్గాల వత్తిడికి లొంగి, తటస్థ విధానాన్ని బలహీనపరచే ధోరణికిది తార్కాణం.

సామ్రాజ్యవాద దుర్యర్యలను నిశితంగా విమర్శించవలసిన సందర్భాలలో అలా విమర్శించక పోవటం, సామ్రాజ్యవాదుల దురాక్రమణను అందుకు ప్రజల ప్రతిఘటనను రెంటినీ ఒకే విధంగా చిత్రించటం, ఇటీవల భారత ప్రభుత్వ విధానాలలో ఒక లక్షణంగా రూపొందుతోంది.

కాంగో, వియత్నాం, మలేషియా వంటి సమస్యలన్నింటిపైనా ఏదో విధంగా ఉద్రిక్తత ఏర్పడరాదనే, సాధారణ వాంఛను భారతప్రభుత్వం వ్యక్తంచేస్తున్నదనేతప్ప పై సందర్భాలన్నింటిలోనూ, అంగ్లో, అమెరికన్ సామ్రాజ్యవాదుల దురాక్రమణ జరగటమూ, కాంగో, వియత్నాం, మలేషియా ప్రజలు తమ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవటమూ, ఆ దేశాల ప్రజల ప్రతిఘటనకు తగిన సానుభూతి ప్రదర్శించటం ఇటీవల భారత ప్రభుత్వ విధానాలలో ఒక లక్షణంగా రూపొందుతోంది.

ఈ అంశాన్ని ఎట్టి అనుమానాలకు అవకాశంలేకుండా, ప్రధాన మంత్రి, రక్షణమంత్రివంటివారు ప్రకటించవలసి ఉంది. అలాకాక సందిగ్ధ ప్రకటనలు చేయటం, మినహాయింపులతో మాట్లాడడం అత్యంతప్రమాదకరం. ఈబలహీనతను అవకాశంగా తీసుకొనే మితవాద అభివృద్ధినిరోధక శక్తులు, తటస్థ వైదేశిక విధానంపై తమ దాడిని తీవ్రతరం చేస్తున్నారు.

బంగాళాఖాతంలో చైనా సబ్మెరైన్లు ప్రవేశించాయనే వార్త అసత్యమని ఈ సంవత్సరం అక్టోబరు 1 వ తేదీ నుండి చైనా విమానాలు భారత పరిహద్దుల ఉల్లంఘన చేయలేదని, రక్షణ మంత్రి చవాన్ పార్లమెంటులో స్పష్టంగా ప్రకటించినప్పటికీ, ఆ సమస్యపై కొందరు సభ్యులు అదేపనిగా ప్రశ్నలు వేయటానికి కూడా ప్రభుత్వ మెతకతనమే కారణం.

భారత-చైనా పరిహద్దువివాదంపై కొలంబో సూచనల ప్రాతిపదికపై చర్చలు ప్రారంభించడానికి, భారతప్రభుత్వం సిద్ధంగాఉంది. కాని చైనా మాత్రం అందుకు సిద్ధపడలేదు. ఫలితంగా ఈ సమస్యపై ప్రచ్ఛన్న యుద్ధవాతావరణం కొనసాగుతూనే ఉంది.

ఈ విషయంలో చైనా మొండి

జనవరిలో పాక్ అధ్యక్ష ఎన్నిక

అధికార ప్రకటన

కరాచీ, డిసెంబరు 1

పాకిస్తాన్ అధ్యక్షపదవికి ఇంతకుముందు ప్రకటించినట్టు మార్చిలోకాక, జనవరి 2 వ తేదీననే ఎన్నిక జరుగుతుందని ఎన్నికల చీఫ్ కమిషనర్ నేడు ప్రకటించారు.

తూర్పు, పశ్చిమ పాకిస్తాన్ రెండింటిలోను ఒకే రోజున పోలింగ్ జరుగుతుందని. జనవరి 2 వ తేదీనే ఎన్నిక కార్యక్రమం పూర్తిచేయబడుతుందని కూడా ఆ ప్రకటనలో వివరించారు.

పాక్ అధ్యక్షపదవికి ఇప్పటి పాక్ నియంత అయూబ్‌ఖాన్ పాలకపక్షం తరపున, ప్రతిపక్షం ఐక్యసంఘటన తరపున మిస్‌ఫాతిమా జిన్నా, మరొక యిద్దరు అనామక స్వతంత్ర అభ్యర్థులు పోటీపడ్డారు. అనామక స్వతంత్ర అభ్యర్థులు పోటీపడ్డారని తాము నిర్ణయించినట్లు ఎన్నికల అధికారి కిరీటంతోనే తాము నిర్ణయించినట్లు ఎన్నికల చీఫ్ కమిషనర్ తెలిపారు.

రాష్ట్ర అసెంబ్లీలకు మాత్రం ఎన్నికలు తరువాత జరుగుతాయట.

ఆగ్రాలో నిర్మించే కుష్టు చికిత్సా కేంద్రం

స్థలనిర్ణయంపై వాదోపవాదాల పరిశీలన

న్యూఢిల్లీ, డిసెంబరు 1

ఆగ్రాలో నిర్మించ తలపెట్టిన కుష్టు చికిత్సా కేంద్రానికి సంబంధించిన స్థలం విషయంపై నేడిక్కడ అత్యున్నత స్థాయిలో ఇష్టాగోష్ఠి వర్చులు జరిగాయి.

ఈ చికిత్సా కేంద్రాన్ని తాజ్‌మహల్‌కు సాధ్యమైనంత దూరంగా నిర్మించాలని కేంద్ర విద్యామంత్రి, రవాణా మంత్రితో హాకొంతమంది మంత్రులు కోరారు. అయితే తాజ్‌మహల్ నెహ్రూ కంకుస్థాపన చేసిన స్థలంలోనే ఈ కేంద్రాన్ని నిర్మించాలని ఆరోగ్య మంత్రివర్యులు కోరుతున్నారు. ఈకేంద్రం నిర్మాణానికి తలపెట్టిన స్థలం తాజ్‌మహల్‌కు కేవలం రెండు కిలోమీటర్ల దూరంలోనే వుంది.

మెక్సికోలోని జలాపా స్టేడియమ్‌లో ఒక బహిరంగసభ తరువాత జరిగిన త్రొక్కిసలాటలో 24 మంది చనిపోయారు.

అవినీతికి మారుపేరయిన ఆంధ్రప్రభుత్వం

[1 వ పేజీ తరువాయి]

తని ఎంత చెప్పినా శ్రీ దత్తుల వదలకపోవటం కాదా అని శ్రీ వావిలాల ప్రశ్నించారు.

దీనిపై ఆహార మంత్రి శ్రీ బరదామిరెడ్డి కోపంతో ఇలా అన్నారు:

"ఈ ఆరోపణకు నా తీవ్ర అభ్యంతరం తెలుపుతున్నాను. ఎట్టి న్యాయ విచారణకైనా నేను సిద్ధమే. సత్యాయ తాను చేసిన ఆరోపణను నిరూపించలేని పక్షంలో ఆయన సభ్యత్వానికి రాజీనామా ఇవ్వాలి. ఆయనే నిరూపించ గల్గితే నేను రాజీనామా చేస్తాను.

ముఖ్యమంత్రి: సభ్యుని మాట్లాడనివ్వండి. ఆయన ప్రసంగాన్ని అడ్డుతగలవద్దు

స్పీకర్: సభ్యులకు హక్కులున్నాయి. అయితే ఆరోపణలు చేసేముందు విషయాలు తెలుసుకోవాలి. ఏదో ఒక ఆధారం లేనిదే దయచేసి వ్యక్తిగత ఆరోపణలు చేయకండి.

ముఖ్యమంత్రి: ప్రతిపక్ష నాయకుల ప్రసంగాలను నేను జాగ్రత్తగా విన్నాను. వారెవరూ వ్యక్తిగతదూషణలకు పూనుకోలేదు. సభ్యుడు పట్టాడు తప్పిన బండి.

స్పీకరు: శ్రీ గోపాలకృష్ణయ్య వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నాడు.

ఒక కమ్యూనిస్టుసభ్యుడు: కమ్యూనిస్టులకు రిపబ్లిక్ డే నాడు ఇస్తూంటారు నిన్న కాంగ్రెసు సభ్యుడు చేసిన నానారకాల ఆరోపణలకు ఆధారాలున్నాయా?

ముఖ్యమంత్రి: అవి వేరే విషయం. గుంటూరులో ఎ. ఐ. సి. సి. సమావేశాన్ని గురించి ఆనంబద్ద లెక్కలను ప్రతిపక్షం వారు పేర్కొనగా అలా అనటం జరిగింది

స్పీకరు:



శ్రమికవర్గంకోర్కెలసాధనకుదేశవ్యాప్తంగా సన్నాహాలుచేయండి

కార్మిక సంఘాల సమైక్య కార్యాచరణకు 'సంగ్రామ్ సమితి' పిలుపు

అహ్మదాబాద్‌లో అక్టోబర్‌లో వివిధ కేంద్ర కార్మిక సంస్థలు, కేంద్ర ఉద్యోగుల సంఘాలూ కలిసి శ్రామిక ప్రజానీకానికి సంబంధించిన 6 కోర్కెలతో ఒక ఉమ్మడి ప్రణాళికను ఆమోదించిన విషయం పాఠకులెరిగినదే.

అక్టోబర్ మాసం నుండి యిందుకు సంబంధించి జరిగిన కృషిని, ఉద్యమాన్ని, ప్రభుత్వ విధానాలనూ సమీక్షించిన సంగ్రామ్ సమితి (అహ్మదాబాద్ సమావేశంలో ఎన్నికైన కార్యాచరణ సమితి) వచ్చే సంవత్సరం తొలిభాగంలో దేశవ్యాపిత కార్యాచరణ అనివార్యమౌతున్నదని నిర్ణయించింది. ఇందుకు అవసరమైన సన్నాహాలు చేయవలసిందిగా కార్మిక సంఘాలన్నింటికీ పిలుపు యిచ్చింది.

నవంబరు 20, 21 తేదీలలో ఢిల్లీలో జరిగిన సమావేశమైన రాష్ట్రీయ సంగ్రామ సమితి, అక్టోబర్ 14 న జరిగిన అహ్మదాబాద్ సమావేశం దరిమిలా జరిగిన పరిణామాలను సమీక్షించింది.

పారిశ్రామికశాంతి తీర్మానం అమలుకు జిల్లాలోనే సాధికారత కల్గిన బోర్డులతో కాలక్షేపంచేస్తూ ప్రభుత్వం తన పూర్వపుధోరణిలోనే కొనసాగుతూ వుంది. యావత్తు కార్మికవర్గం. శ్రామిక ప్రజానీకం అంతటితో కలిసి దేశవ్యాపకంగా పెద్దపెట్టున, నిర్ణయాత్మకమైన కార్యాచరణకు పూనుకుమిందవలసిన తరుణం ఆసన్నమౌతున్నదనేది స్పష్టం. సమితి అహ్మదాబాద్ సమావేశంలో తీర్మానించిన ప్రకారం కార్యాచరణ ప్రారంభించేటందుకు అనువారాల వ్యవధి మాత్రమే మిగిలివుంది. కార్మిక సంఘాలన్నీ తమలోగా యిందుకు అవసరమైన సన్నాహాలన్నీ పూర్తిచేసుకోవాలని సమితి కోరుతున్నది.

తక్షణ చర్యలు

ఈ దేశవ్యాపిత పుష్యమంలో విస్తారంగా ప్రజానీకం పాల్గొనేటందుకోసం సమితి తన సంఘాలన్నింటినీ యీ దిగువ తక్షణచర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ వుంది.

* ప్రణాళికలోని అంశాలను విస్తృతంగా ప్రచారం చేయాలి అందుకోసం ప్రాంతాల వారీగా, రాష్ట్రాలవారీగా మహాసభలు, సదస్సులు జరిపి ఆ కోర్కెలను వివరించాలి.

* ఈ మహాసభల్లో కార్మికోద్యమంలోని అన్ని తరగతులనూ, వివిధ ప్రజా ఉద్యమాలకు చెందినవారినీ కలుపుకురావాలి.

* ఈ మహాసభల సందర్భంగా ప్రజా ప్రదర్శనలు, బహిరంగ సభలు జరిపి, యీ ప్రణాళికలోని కోర్కెల ప్రాధాన్యతపై తీర్మానాలు ఆమోదించాలి. వాటిని ప్రధాన మంత్రికీ హోం మంత్రికీ పంపాలి.

* అన్ని రాష్ట్రాలలోను 'కోర్కెల దినోత్సవం' జరిపి ఆ సందర్భంలో ఆయా రాష్ట్రాలన్నింటిలోని వివిధ ప్రాంతాలలో సభలు, ప్రదర్శనలూ జరపాలి.

* ఆయా రాష్ట్రాలలో వివిధ ప్రాంతాలలో జరిగే కార్యాచరణను సమన్వయపరచేటందుకు యాక్షన్ కమిటీలను యేర్పాటు చేయాలి

సంగ్రామ సమితి కార్యకర్తలు ఆయా రాష్ట్రాలవారీ సదస్సులకు హాజరై, సమితి తీర్మానాలను అక్కడ వివరించాలి. వివిధ రాష్ట్రాలలో జరిగే సన్నాహాలను కేంద్రానికి నివేదించాలి.

సమితి సమావేశం తిరిగి జనవరి మొదటివారంలో జరుగుతుంది. ఆ సమావేశంలో దేశ వ్యాపిత కార్యాచరణకు తేదీ నిర్ణయించి జరుగుతుంది. ఇంతవరకు మన సమితి కార్యకలాపాలకు దూరంగా వున్న యితర కార్మిక సంఘాలను కలుపుకొని వచ్చేటందుకు యీ లోగా కృషి చేయాలి.

పార్లమెంటుకు సమర్పించేటందుకు సమితి ఒక బిల్లు మెమొరాండాన్ని కూడా ఆమోదించింది.

ఉమ్మడి ఆశయాల సాధనకు కార్మికోద్యమాన్ని ఐక్యంచేయండి!

కార్మికోద్యమానికి ప్రపంచ కార్మిక సమాఖ్య విజ్ఞప్తి

1961 లో మాస్కోలో జరిగిన ప్రపంచ కార్మిక సమాఖ్య 6 వ కాంగ్రెస్ దరిమిలా ప్రపంచ పరిస్థితిలో కొన్ని మంచి పరిణామాలొచ్చాయి. కార్మికోద్యమ ఐక్యతకోసం సమాఖ్య తన కృషిని యినుమడింపించింది ఇందువల్ల కొన్ని ప్రాథమికమైన సత్ఫలితాలు ఏర్పాటయినవి. సామ్రాజ్యవాద గుత్త పెట్టుబడిదారీ వ్యవస్థలకు వ్యతిరేకంగా, నిత్య జీవితంలో తమ పని పరిస్థితులను మెరుగు పరచుకునేటందుకు కార్మిక వర్గం జరిపే నిత్య కృషిలో, పోరాటాల్లో ఐక్యతా వాంఛ సార్వజనీనంగా వ్యక్తమౌతూ వుంది.

ఈ పరిణామాలన్నింటిని సమీక్షించిన ప్రపంచ కార్మిక సమాఖ్య జనరల్ కౌన్సిల్ (ఈ సమావేశం అక్టోబరులో బుడాపెస్టులో జరిగింది) యీ ఐక్యతా సాధన కృషిని యితోధికం చేయాలని, సమాఖ్య స్వయంగా యిందుకు చొరవ తీసుకుంటుందనీ ప్రకటించింది

సమితి నిర్ణయాలనూ, ప్రధాన కార్యదర్శి నివేదికనూ సమర్థిస్తూ, ఆ. ఆ. ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. ఏ. డాంగే చేసిన ప్రసంగాన్ని ఇదివరలో ప్రచురించాం. ఇప్పుడు సమితి చిరుదల చేసిన విజ్ఞప్తిని సంక్షిప్తరూపంలో పాఠకులకు అందిస్తున్నాము. సం॥)

కార్మిక సోదరులారా! ప్రపంచ కార్మికోద్యమ కార్యకర్తలారా!

మీరంతా మీ మీ రాజకీయ విశ్వాసాలకు, జాతి, మత, కేంద్ర సంస్థల అనుబంధాలతో నిమిత్తం లేకుండా సామ్రాజ్య వాదానికీ, గుత్త పెట్టుబడులకు వ్యతిరేకంగా వలసవ్యవస్థకు వ్యతిరేకంగా శాంతికోసం జాతీయ స్వాతంత్ర్యం కోసం, కార్మిక సంఘాల హక్కులకోసం, ప్రజా స్వామిక హక్కులకోసం, పాంపిక పురోభివృద్ధికోసం, ప్రజా స్వామిక హక్కులకోసం పోరాడుతున్న స్థితిని ప్రపంచ కార్మిక సమాఖ్య సాధారణ సమితి గమనిస్తున్నది. మీ పోరాటాలను మరింత పటిష్ట మొర్చు కునేటందుకు కార్యాచరణలో ఐక్యతను మరింత పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నది.

దాలాదేశాలు యిప్పటికే వలసవానిసత్వపు బంధనాలను ఛేదించుకొని. జాతీయ స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్నవి.

మాస్కో అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందం ఒక ప్రముఖ సంఘటన. దానిని ప్రపంచ మంతటా అనేక కార్మిక సంఘాలూ, తమ తమ అనుబంధాలతో నిమిత్తం లేకుండా విశాల ప్రజానీకమూ హర్షించాయి. అన్ని రకాల అణ్వస్త్ర పరీక్షల నిషేధాని కిది తొలిమెట్టు అని అభిప్రాయం వ్యక్తం చేశాయి.

తటస్థ దేశాలు కార్మికవర్గమూ, సామ్రాజ్యవాదం చేత, గుత్తపెట్టుబడిదారీ వర్గాలచేత అణగార్చబడిన వివిధ తరగతుల ప్రజలూ సమైక్యమవడం, ఐక్యంగా పోరాడితే మానవాళి నెదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించ గలిగిన శక్తిగా ఆవిర్భవించ గలవు.

ఐక్యత ఒక్కటే విజయానికి హామీ

1961 లో మాస్కోలో జరిగిన 6 వ ప్రపంచ కార్మిక మహాసభ నిర్ణయాలకు అనుగుణంగా కార్మికవర్గ ఐక్యతను పెంపొందించే కోసం అంతర్జాతీయంగా కార్మికోద్యమ ఐక్యతను పునరుద్ధరించే కోసం సమాఖ్య తన కృషిని గట్టిగా కొనసాగిస్తూ వుంది. ఈ కృషి అమెరికా నాయకత్వాన వున్న సామ్రాజ్యవాదానికీ, వలస వాదానికీ, గుత్తపెట్టుబడిదారీ వ్యవస్థకూ వ్యతిరేకంగా జరిగే పోరాటానికి బలాన్ని చేకూర్చుతుంది.

ఈ కృషివల్ల యిప్పటికే కొన్నిసత్ఫలితాలు వచ్చాయి.

సార్వజనీనమైన ఐక్యతా వాంఛ

గత కొంది సంవత్సరాలుగా పెట్టుబడిదారీ దేశాలలో గుత్త పెట్టుబడుల కేంద్రీకరణ, ఆ దేశాల ఆర్థిక వ్యవస్థకు చెందిన వివిధ విభాగాలపైనా నాటి పెత్తనం పెరిగింది. ఇందుకోసమే, సామ్రాజ్యవాద రాజ్యాలమధ్య పైరుదాలు తీవ్రమౌతున్నవి. పశ్చిమయూరప్ రాజ్యాలకూ అమెరికాకు మధ్య సంబంధాలలోనూ ఉమ్మడి మార్కెట్ దేశాల అంతరంగిక సంబంధాలలోనూ వ్యక్తమౌతున్న విభిన్నతలు యిదే విషయాన్ని రుజువు పరుస్తున్నవి.

తమకు ఎదురవుతున్న యీ ఇబ్బందుల నుండి బైటపడేందుకు ఉమ్మడిమార్కెట్ దేశాల ప్రభుత్వాలూ అనేక పథకాలను రూపొందించుతున్నవి. ఈ పథకాలన్నింటి లక్ష్యం ఒకటే అదే మంటే తమ యిబ్బందుల పరిష్కారం కోసం కార్మిక వర్గంపై మరింతభారంవేయడం. దక్షిణ అమెరికాలో, గుత్తా పెట్టుబడిదారీ వరాలు అభ్యుదయ సాధనకోసం ఐక్యత అనే ముసుగు వెనుక చేస్తున్న ప్రయత్నం కూడా యిదే.

గుత్త పెట్టుబడిదారీ వర్గం ప్రారంభించిన యీ దాడిని యూరపు, ఆసియా, దక్షిణ అమెరికా కార్మికులు, పెద్ద పెద్ద సమ్మెలతో, పోరాటాలతో ప్రతిఘటిస్తున్నారు. హెచ్చువేతనాలకోసం యితర పాంపిక ఆర్థిక కోర్కెలకోసం, ప్రజా స్వామిక హక్కులకోసం, సమ్మె చేసే హక్కుకోసం కార్మికులు స్వెయిన్‌వంటి నియంతృత్వ దేశాలలో సైతం నిరంతరం పోరాడుతున్నారు. ఈ పోరాటాల అభివృద్ధి పలితంగా, పరిశ్రమలవారీగానూ, జాతీయ స్థాయిలోనూ ఐక్యకార్యాచరణ పెంపొందుతున్నది.

సామ్రాజ్యవాదానికీ, గుత్త పెట్టుబడులకూ వ్యతిరేకంగా జరిగే యీ పోరాటాలద్వారా వివిధ కేంద్ర కార్మికసంస్థలమధ్య సంబంధాలు పదవగాహన పెంపొందుతున్నవి.

అంతర్జాతీయ కార్మికసంఘాలమధ్య సంబంధాలూ, సహకారమూ పెంపొందాలనే వాంఛ కార్మికవర్గంలో బలమౌతున్నది. ప్రపంచ కార్మిక సమాఖ్య అనుబంధ సంఘాలపట్ల వికక్ష చూపే పూర్వపు దోరణికూడా తగ్గిపోతుంది.

ప్రపంచ కార్మిక సమాఖ్య ఒక్కటి మాత్రమే గాక అంతర్జాతీయ వేద్యా కార్మిక సంఘాల సమాఖ్యవంటి సంస్థలకు అనుబంధమైన సంఘాలలో క్షీణం ఈ ఐక్యతాభావం వ్యక్తమౌతున్నది.

బ్రిటిష్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌వంటి జాతీయ స్థాయి కార్మికసంస్థలు వివిధ అంతర్జాతీయ కార్మిక సంస్థల మధ్య ప్రతినిధివర్గాల మార్పిడి. సత్సంబంధాలు పెంపొందించాలని కోరుతున్నవి.

ప్రపంచ కార్మిక సమాఖ్య యీ సత్ఫలితాలను పట్ల తన హర్షాన్ని ప్రకటిస్తున్నది.

అయితే, యీ ఐక్యతా కృషి యింకా తగినంత ఉన్నత స్థాయికి చేరలేదనే సమాఖ్య భావన, ఇదుకోసం మనలో వ్యక్తమౌతున్నపాలనలోసరిదిద్దుకుంటూ, వేద్యాకార్మిక సంఘాల సమాఖ్యకు అనుబంధంగా వున్న కొన్ని సంఘాలు మన సంస్థలపట్ల అనుసరిస్తున్న విధక పూరిత విధానాలను ప్రతిఘటించేటందుకు పూనుకోవాలి.

ట్రేడ్‌యూనియన్ హక్కులు, ప్రజా లోదనలను యేర్పాటు చేసుకొని ఉమ్మడికార్యాచరణను పెంపు చేసుకోవడం చాల ఉపయుక్తంగా వుండగలదని సమితి భావిస్తున్నది.

వచ్చే సంవత్సర మే దినోత్సవ సందర్భంగా వివిధ కార్మిక సంఘాలు పరస్పర యేకీభావంతో ఉమ్మడి కార్య ప్రణాళికలను రూపొందించి, వాటి ఆధారంగా ఉమ్మడి ప్రదర్శనలు, ర్యాలీలు జరపడం సాధ్యమని సమితి భావిస్తున్నది. శాంతి, ట్రేడ్ యూనియన్ ప్రజాస్వామిక హక్కులు, జాతీయ స్వాతంత్ర్యం సామ్రాజ్యవిరోధ్ధి యిత్యాది సమస్యలపై యిది సాధ్యపడుతుంది.

ఈపరిస్థితిఅంతటి దృష్ట్యా, కార్మికోద్యమం ఐక్యత దిశగా మరింత ముందుకు సాగడం సాధ్యమని సమాఖ్య విశ్వసిస్తున్నది. అంతర్జాతీయ వేద్యా కార్మిక సంఘాల సమాఖ్య, క్రైస్తవ కార్మిక సంఘాల అంతర్జాతీయ సమాఖ్య, జాతీయ స్థాయిలోని స్వతంత్ర సంఘాల ప్రతినిధులందరితో వారి అనుబంధాలతో నిమిత్తం లేకుండా, ఎక్కడైనాసరే సమయంలోనైనా నడే పరస్పర సహకారోద్యమాలకు సమాఖ్య సిద్ధంగావుందని సమితి మరోసారి ప్రకటిస్తున్నది. ఇలాంటి సహకారోద్యమాలు కార్మికవర్గం పోరాడుతున్న సమస్యలపై ఉమ్మడి కార్యక్రమాలకు రూపొందించడానికి తోడ్పడగలవు. మా సమాఖ్య స్వయంగా అందుకు కొన్ని ప్రతిపాదనలు చేస్తుంది. ఇతర సంస్థల ప్రతినిధులు చేసే ప్రతిపాదన లన్నింటిని పావధానంగా పరిశీలిస్తుంది. 1946 నాడే యిలాంటి సాధ్యపడగా యీనాడు అందుకు మరింతహెచ్చు అవకాశ కలదని సమితి అభిప్రాయపడుతున్నది.

వచ్చే సంవత్సరం ప్రపంచ కార్మిక సమాఖ్య 20 వ వార్షికోత్సవం జరుగుతుంది. కార్మికోద్యమ ఐక్యతా సాధన కృషిని మరింత ముందుకుగొని పోయే విధంగా యీ ఉత్సవాన్ని జయప్రదం చేయాలని సమితి కార్మిక వర్గానికీ, ప్రపంచ సంఘాలకూ కార్మికోద్యమ కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తున్నది.

కార్మికవర్గ ప్రయోజనాలపై గుత్త పెట్టుబడిదారీ వర్గాల దాడులు, సమ్మెర మౌతున్న యీనాటి సమాఖ్య, కార్మికవర్గంపక్షాన అతంత నిలబడానికి కృతనిశ్చయమై వుంది. కార్మిక వర్గ అంతర్జాతీయతా సూత్రానికి అచ్చితంగా కట్టుబడి వుందని సమితి పునరుద్ఘాటిస్తున్నది.

కార్మిక వర్గ మంతా, కార్మిక సంఘాలన్నీ, తమతమ అంతర్జాతీయ అనుబంధాలతో నిమిత్తం లేకుండా, కార్మిక వర్గానికి అత్యంత ఆవశ్యమైన శాంతి, జాతీయ స్వాతంత్ర్యం, జీవిత ప్రమాణాభివృద్ధి, పాంపిక పురోభివృద్ధివంటి మహోత్తమ ఆశయాల సాధన కోసం జరిగే ఉమ్మడి పోరాటాలలో పాల్గొనవలసిందిగా వాటిని పురోగమింప జేయవలసిందిగా సమితి విజ్ఞప్తిచేస్తున్నది.

అన్నిదేశాలకార్మికులారా ఏకంకండి

కార్మికులకు, ఉద్యమ కార్యకర్తలకు విజ్ఞప్తి

ఆఫ్రికా, దక్షిణ అమెరికా, పశ్చిమ యూరప్, ఆగ్నేయాసియా, సమీప, దూర ప్రాచ్యాలు, అరబ్ దేశాలు మొదలైన విశాల ప్రాంతాలలో కార్మికవర్గం పనిపరిస్థితులనూ, కార్మికోద్యమ హక్కులకూ, ఆర్థిక విధానాలను సంబంధించిన విధానాలకూ, దక్షిణలకూ సంబంధించిన అనేక నిర్దిష్టమైన సమస్యలున్నవి. ఈ ప్రాంతాలలో వివిధ కార్మిక సంఘాలు, ప్రాంతీయస్థాయిలో పరస్పర సహకారానికై యేర్పాటు చేసుకున్నాం. వీనిలో ట్రాన్స్‌పోర్టు, పర్తక గుమాస్తాలు, వ్యవసాయ కార్మికులు, బుంగ్లవద్ద పనిచేసేవారి సంఘాలు చాలా పెద్దవి.

ఈ సంఘాలు పనివారికి గణనీయమైన పొకర్యాలు సంపాదించి పెడుతున్నవి. అన్ని పరిశ్రమల్లోనూ ఉమ్మడి ఒప్పందాలు అమలు జరుపుతున్నవి. కార్మికుల, పని పరిస్థితులను క్రమబద్ధం చేస్తున్నవి. వేతనాల, అలవెన్సుల స్థాయిలను నిర్ణయిస్తున్నవి. ప్రభుత్వం అన్ని పరిశ్రమల్లోనూ కనీస వేతనాలు గ్యారంటీ చేసింది. కార్మిక సంఘాల ప్రతినిధులను ప్రతియేటా వార్షిక సమావేశాలలో ఎన్నుకుంటూ వుంటాయి.

ఉద్యమ ఐక్యత

'ఇటీవలివరకూ మా కార్మికోద్యమ చిన్నాభిన్నంగా వుండేది. ఆఫ్రికన్ జనరల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ లేబర్, కాంగోలీస్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఫ్రీ ట్రేడ్‌యూనియన్స్, ఆఫ్రికన్ కాన్ఫెడరేషన్ ఆఫ్ క్రిస్టియన్ వర్కర్స్,

(మిగతా 4 వ పేజీలో)

పెట్టుబడిదారీ యేతర పంథాలో బ్రజ్విల్లి కాంగో పురోగతి

ఐక్యకార్మికోద్యమం నిర్వహిస్తూన్న పాత్ర

అక్టోబరు మాసంలో బ్రెజ్విల్లి కాంగో (పూర్వపు ఫ్రెంచి వలస) పార్లమెంటరీ ప్రతినిధివర్గం ఒకటి సోవియట్ యూనియన్‌ను సందర్శించింది ఈ ప్రతినిధి వర్గానికి జాతీయ శాసనసభ స్పీకరు, ప్రముఖ కార్మిక నాయకుడు అయిన లిమోన్ అంగార్ నాయకత్వం వహించారు. సామ్రాజ్యవాద అనుకూల విధానాలను అనుసరిస్తూ వుండిన అధ్యక్షుడు యూలూ తదనంతరం, కార్మిక, అభ్యుదయ పక్షాల నాయకత్వాన తమ దేశం పాటించిన ప్రగతి పెట్టుబడిదారీయేతర అభివృద్ధి పంథాను అనుసరిస్తున్న తమ అనుభవాలనూ, 'న్యూటైమ్స్' పత్రికకు ఇచ్చిన ఒక యింటర్వ్యూలో తెలియజేశారు. ఆ సమాచారాన్ని సంక్షిప్త రూపంలో యిస్తున్నాం-సం॥]

"కాంగోలో కార్మిక సంఘాల సభ్యత్వం 85 వేలు. మధ్యతరగతి గుమాస్తాలు, కార్మికులూ అంతా యిందులో చేరి వున్నారు. 10 లక్షల జనాభా కలిగిన మాలాంటి చిన్న దేశంలో కార్మికవర్గం యీ సంఖ్య గణనీయమేనని చెప్పుకోవాలి.

"మా యూనియన్లను పరిశ్రమల ప్రాతిపదికపై యేర్పాటు చేసుకున్నాం. వీనిలో ట్రాన్స్‌పోర్టు, పర్తక గుమాస్తాలు, వ్యవసాయ కార్మికులు, బుంగ్లవద్ద పనిచేసేవారి సంఘాలు చాలా పెద్దవి.

ఈ సంఘాలు పనివారికి గణనీయమైన పొకర్యాలు సంపాదించి పెడుతున్నవి. అన్ని పరిశ్రమల్లోనూ ఉమ్మడి ఒప్పందాలు అమలు జరుపుతున్నవి. కార్మికుల, పని పరిస్థితులను క్రమబద్ధం చేస్తున్నవి. వేతనాల, అలవెన్సుల స్థాయిలను నిర్ణయిస్తున్నవి. ప్రభుత్వం అన్ని పరిశ్రమల్లోనూ కనీస వేతనాలు గ్యారంటీ చేసింది. కార్మిక సంఘాల ప్రతినిధులను ప్రతియేటా వార్షిక సమావేశాలలో ఎన్నుకుంటూ వుంటాయి.

ఈ నెల 16 వ తేదీ విశదవోలు దివిజన్ విద్యుత్ శక్తి ఇంజనీరు కార్యాలయముండు 34 గంటలు నిరాహార దీక్షతహించిన విద్యుత్ కార్మికులు 16 మంది.

హంగరీ సాయంతో నెలకొల్పనున్న గాజు ఫ్యాక్టరీ

శాసనసభకు సమాచార పత్రం

హైదరాబాద్, నవంబరు 30

హంగరీ సహాయంతో హైదరాబాద్‌లో నెలకొల్పనున్న గ్లాసు ఫ్యాక్టరీకి కావలసిన యంత్రాలలో 23 లక్షల ఎబెదగల వాటిని దిగుమతి చేసుకోనవసరం లేకుండా ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ అధ్యక్షుడు ఇటీవల హంగరీ వెళ్ళి జరిపిన తర్పలవలన వీలైనదని నేడు శాసనసభకు ముఖ్యమంత్రి సమర్పించిన సమాచారాన్ని బట్టి తెలిసింది.

ఈ యంత్రాగారాలలోని ఇంధన విభాగాల గురించి భారత ప్రభుత్వం చేసిన మూడవల మేరకు ఈ తగ్గింపు సాధ్యమైందని ఈ నివేదికలో ఉంది.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ అధ్యక్షుడు హంగరీలోని 'కాంప్లెక్స్ కంపెనీ'తో చర్చలు జరిపారు. ఇందులో 18 లక్షల మేరకు ఇంధనయంత్ర విభాగాలలో తగ్గింపు, మరొక రీత్యా మరో రు 5 లక్షలు తగ్గింపు జరిగింది.

ఈ యంత్రాల దిగుమతి, సుంకాలెల్లింపు, తరలింపు, ఫ్యాక్టరీ నిర్మాణం మున్న గు జర్చులన్నీ పోతే మొదట అనుకున్నదాని కంటే రు 31 లక్షలు తగ్గవచ్చునని ఈ నివేదికలో పేర్కొన్నారు.

వాయిదాల చెల్లింపులో కూడా మరికొంత పొలత్యం సాధించడం జరిగిందనీ ఇందులో తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ అధ్యక్షుడు మేనేజింగ్ డైరెక్టరు ఆంధ్రప్రదేశ్‌లో ఒక దుక్కి ఇనుము ఫ్యాక్టరీని నెలకొల్పే విషయమై ఇస్రాయిల్, నార్వే, పశ్చిమ జర్మనీలలోని కంపెనీలతో మాట్లాడటం జరిగిందనీ విద్యుచ్ఛక్తి మోటార్లు తళ్ళఅద్దాల తయారీ, విద్యుత్తీగలు మున్నగునవాటిని ఉత్పత్తి చేసే విభాగాలను కూడా వీరు తర్పించినట్లు తెలియజేశారు.

లారీ ప్రమాదంలో డ్రైవరు మరణం

నెల్లూరు, నవంబరు 29

నెల్లూరు నజీరియా ట్రేడ్స్ ప్రయివేటు లిమిటెడ్‌వారికి చెందిన పెట్రోలు ట్రక్కు నిన్న మధ్యాహ్నం కడపనుండి నెల్లూరు వస్తున్న సందర్భంలో దామరమడుగువద్ద ప్రమాదానికిగురై బోల్తాపడింది. ఒకరాడ్ పిరిగి స్టీరింగు పళంతప్పి యీ ప్రమాదం జరిగిందట. ఈ ప్రమాదంలో డ్రైవరు యస్. జాన్‌రావు అలియాస్ దెబ్బలు తగిలాయి. నెల్లూరు హెడ్ క్వార్టర్సు హాస్పిటలుకు తీసికొనిరాగా, చికిత్స చేయకముందే అతడు చనిపోయాడు. అదే ట్రక్కులో వస్తుండిన యిద్దరు నల్లు యస్. మస్తాన్, యస్. ఇమాంసాబ్, చికింగు బుస్ నెక్లెస్ వి. వెంకట సుబ్బయ్యగారలకు కూడ దెబ్బలు తగిలాయి. మొదటి యిద్దరు హాస్పిటలులో చికిత్సపొందుతున్నారు. (వి. వి)

ఏజెంట్లు కావలెను

నందీవారి కాలువలు, పేపర్లు మొదలైన వాటికి ఆర్డర్లు బుక్ చేయుటకు పార్ట్‌టైమ్ ఏజెంట్లు కావలెను. తగిన కాంపిట్సు కొరకు వ్రాయండి.

NANDI KNITTING WORKS,
PHAGWARA - 10.



రేడియో

శుక్రవారం, డిసెంబరు 4
శక 1886 ★ మార్గశిర 13

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, ప్రసార విశేషాలు; 6-40 అం. వా: 6-45 హై. రికే; 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా; 7-15 వచనరంగం; 7-20 హై. రికే; 7-45 చల్లా కృష్ణమూర్తిశాస్త్రి; 8-00 అం. వా; 8-15 హై. రికే; 8-30 హై. వరె; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 11-30 రాష్ట్రగానం; 11-45 మాధ్యమిక పాఠశాలకు; 12-15 బాలరథం - వ్యాఖ్యలు; 12-30 కార్మికులకు; 1-00 వనితావాణి; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా; 6-15 హై. రికే; 6-20 గ్రామస్థుల కార్యక్రమం; 7-00 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 మ. రికే; 7-45 మ. రికే; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా; 9-15 ఆంగ్లమున; 9-25 విరామసంగీతం; 9-30 సాహిత్యనందిని; 9-45 చల్లా కృష్ణమూర్తిశాస్త్రి; 10-30 అం. వా; 10-35 వాతావరణ సూచన, సమాప్తి - జన గణ మన.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ; 6-40 అం. వా; 6-45 లక్ష్మీనృసింహ స్తోత్రం; 6-55 జానా-ఇ-షెహర్; 7-00 తె. వా; 7-15 సంకీర్తనం; 7-20 గాంధీమార్గము; 7-45 భజన్; 8-00 అం. వా; 8-15 లలితసంగీతం; 8-30 వేణువు; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 వి. రికే; 12-15 హై. వి. వరె; 12-30 వి. రికే; 1-00 వి. రికే; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 ఢిల్లీకీమ; 2-10 ఉ. వా; 2-20 వేణువు; 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా; 6-15 ప్రస్తుతాంశము 6-20 హై. వి. వరె; 7-00 తె. వా; 7-15 హై. వి. వరె; 7-30 తెలుగుశ్రీ ప్రసిద్ధ నాటక: బొబ్బిలియుద్ధము (ఉదాహరణాత్మక హిందీ ప్రసంగం); 7-45 హై. వి. వరె; 8-55 ప్రస్తుతాంశం; 9.00 అం. వా; 9-15 ఉ. వా, 9-30 వి. రికే; 9-45 భజన్; 10-30 అం. వా; 10-35 సమాప్తి - జన గణ మన.

హైదరాబాద్ - బి

కడప

265.1 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)
ఉదయం: 6-30 హై.ఎ.వరె; 7-45 సమాప్తి.
60.12 మీ (4990 కిలోసై.)
8-00 హై. ఎ. వరె; 9-00 సమాప్తి.
42.02 మీ (7140 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 11-45 హై. ఎ. వరె; 12.15 లలితసంగీతం; 12-30 హై. ఎ. వరె; 2-10 డి. తె. పట్టమ్మాళ్; 2-31 సమాప్తి.

సాయంత్రం: 6-00 హై. ఎ. వరె; 6-20 గ్రామస్థుల కార్యక్రమం; 7-00 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 మ. రికే; 7-45 మ. రికే; 8-55 హై. ఎ. వరె; 9-15 జరుగుతున్న సంఘటనలు; తె సుబ్రహ్మణ్యం ప్రసంగం; 9-30 హై. ఎ. వరె; 9-45 వేణువు; 10-30 హై. ఎ. వరె; 10-35 సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా; 6-45 మంగళ గానము; 7-00 తె. వా; 7-15 సంగీతమంజరి; 7-30 నాదస్వరము; 8-00 అం. వా; 8-15 సమాప్తి.

211.3 మీ (1420 కి లో సై)
41-90 మీ (7160 కిలోసై)

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు; 12-30 మూ: పాఠశాలలకు; 1-00 మాడర్ నిష్కి (స్త్రీలకు); 1.30 అం. వా; 1-40 గీత మంజరి; 1-50 తె. వా; 2-00 మధురగీతం; 2-10 ఉన్నత పాఠశాలలకు; 2-40 సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్యసంగీతం; 6-00 అం. వా; 6-05 మ. ఎ. వరె; 6-20 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు, వాతావరణ సూచన అంగ్లం; 6-30 కార్యక్రమ వివరణ (తమిళం); 6-35 ఎమ్. ఎస్. సద్య; 7-00 తె. వా; 7-15 ఇతరప్రాంత సంగీతం; 7-30 జయభేరి (రూపకం, తెలుగు); 7-45 టి. ఎమ్. కళ్యాణరామన్ కర్ణాటక సంగీత కచేరీ; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా; 9-15 ఆంగ్లమున; 9.30 ఆంగ్లప్రసంగం; 9.40 విరామసంగీతం; 9-45 పాశ్చాత్యసంగీతం, 10-30 అం. వా; 10-35 సమాప్తి - జన గణ మన.

కొడవలూరులో కమ్యూనిస్టుపార్టీ నిధి

కొడవలూరు, డిసెంబరు 1

నెల్లూరుజిల్లా కొడవలూరులో కమ్యూనిస్టు పార్టీకి 34 మంది రు. 56-75 పైకము విరాళంగా యిచ్చారు. ఇందులో రు. 5 లు మొదలు నాలుగణాలవరకు యిచ్చిన వారు అన్నారు.

మతతత్వ పార్టీలను సంస్థలను నిషేధించాలి

జాతీయ ప్రజాస్వామిక సదస్సు తీర్మానం

న్యూఢిల్లీ, నవంబరు 30

దేశంలో మత ప్రాతిపదికపై నున్న రాజకీయ పార్టీలనూ, కొంత వరకూ సైనిక స్వభావంగల సంస్థలను నిషేధించాలని కోరుతూ, నే డిక్కడ ముగిసిన జాతీయ ప్రజాస్వామిక సదస్సు తీర్మానించింది

గత రెండు రోజులుగా ఇక్కడ జరుగుతున్న జాతీయ ప్రజాస్వామిక సదస్సు నేటి సాయంత్రం ముగిసింది.

దేశంలోని మతతత్వ పార్టీలను, మతసంబంధమైనటివి నిషేధించాలని ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మతప్రాతిపదికపైగల రాజకీయ పార్టీలను, కొంతవరకు పైనిక వ్యవస్థగల సంస్థలన్నింటిని నిషేధించాలనే విధంగా సవరించాలని సద్యుడు కోరారు.

ఈ తీర్మానాన్ని మాజీ కేంద్ర మంత్రి శ్రీ కె. డి. మాళవీయా ప్రవేశపెడుతూ, దేశంలో మత కల్లోలాలకు మూలమైన అన్ని శక్తులపై పోరాటం సాగించేందుకు మత రహిత ప్రజాస్వామిక శక్తులను పెంపొందించవలసిన అవసరతను ఈ తీర్మానం నొక్కి చెప్పింది అని అన్నారు.

రాజ్యాంగచట్టంలో నిర్దేశించిన ప్రాథమిక హక్కులను పూర్తిగా అమలు జరపడానికి ప్రభుత్వం, ప్రజలూ అనేక నిర్దిష్టమైన కర్తవ్యాలను తీసుకోవాలని ఈ సదస్సు తీర్మానించింది.

ప్రపంచంలోని ఇతర భాగాలలో మన సాంస్కృతిక జీవనానికి మద్దుతెచ్చిన ఇటీవలి మతకల్లోలాలపట్ల ఈ సదస్సు తీవ్ర ఆందోళనను వెల్లడించింది. ఈ మత అల్లర్లపై చేసిన తీర్మానంలో సదస్సు ఇలా పేర్కొన్నది.

"అసహ్యకరమైన పుకారుకు కారణభూతమైన మతోన్మాదాన్ని అరికట్టకపోతే ఇది మన లౌకిక రాజ్యాంగంయొక్క పునాదులనే నిర్మూలిస్తుంది.

తమతోన్మాదంయొక్క సహజ స్వభావాన్ని వర్జించడానికి మాటజారాలవు."

పాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాక వర్గాలకు రక్షణ ఇవ్వడంలో విఫలమైన పాక్ ప్రభుత్వపై తరిగి ఈ సదస్సు ఖండించింది. తప్పరితంగా పాకిస్తాన్‌లోని అల్ప సంఖ్యాక వర్గాలవారు అసంఖ్యాకంగా భారతదేశం పారిపోయి రావలసి వచ్చిందనీ, దీనిని తక్షణమే అరికట్టడానికి అనువైన పరిస్థితులను కల్పించాలని పాక్ ప్రభుత్వాన్ని కోరింది.

ఈ మత కల్లోలాల మూలంగా నష్టపోయిన భారతీయుల బాధ్యతను కేంద్ర ప్రభుత్వ పునరావాస శాఖ, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాలని కోరుతూ తీర్మానించింది.

అస్సాంలోని విదేశీయుల బహిష్కరణ కార్యక్రమాన్ని తూస్తున్న అధికారులకు జ్యూడిషియల్ అధికారాలను ఇస్తూ కేంద్రం ఇటీవల జారీచేసిన ఉత్తర్వులను హర్షామోదాలను తెలిపింది.

స్థాయిసంఘ నియామకం

దేశంలో మతసామరస్యాన్ని పెంపొందించేందుకు, మతరహితలౌకికవాద, ప్రజాస్వామిక శక్తులను కూడగట్టేందుకు ఈ సదస్సు ఒక స్థాయీ సంఘాన్ని నియమించింది. ఈ సంఘం అఖిలభారత సంస్థగా వుంటుంది. రాష్ట్రాలలో దీని శాఖలు నెలకొల్పబడతాయి. ఇది జాతీయ ప్రజాస్వామిక సదస్సు లక్ష్యాలను, ఆశయాలను దేశంలో ప్రచారంచేసి వాటి సాధనకు కృషిచేస్తాయి. శ్రీయుతులు బూర్గుల రామకృష్ణరావు, కారాబాబ్, యం. ఆర్. షేర్వాని, మౌలానా ఆనద్ మదనీ, గోపాల్ సింగ్, యన్. యన్. మిశ్రా, శ్రీమతి సుభద్రా జోషి ఈ సంఘంలో సభ్యులుగా వుంటారు.

ద్వాదశసూత్ర కార్యక్రమం

భారత రాజ్యాంగయొక్క లక్ష్యాలను సాధించడానికి తలపెట్టిన దేశంలోని మత శక్తులు, పాసిస్టుశక్తుల వన్నాగాలను తుదముట్టించడానికి ఈ సదస్సు దేశంలోని మత రహిత రాజకీయపార్టీలకు ప్రజలకు 12 సూత్రాలతో ఒక కార్యక్రమాన్ని నిర్దేశించింది.

ప్రజాస్వామికరాజ్యాంగం మతరహితలౌకిక వాదంలో తన దృఢవిశ్వాసాన్నీ, ప్రజాస్వామిక మతరహిత రాజ్యాంగాన్ని నాశనంచేయాలని కాంక్షించే మతశక్తులు పాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా సాంఘిక సాంస్కృతిక, రాజకీయ విస్తారంగాలన్నిటా పోరాటం కొనసాగించాలనే తన కృతనిశ్చయాన్ని ఈ సదస్సు పునరుద్ఘాటించింది.

ఈ కార్యక్రమంలోని 12 అంశాలు ఇవి:

1. వర్గకలహాల ద్వారా గాని, పథకాల ద్వారా గాని దేశంలో మత విద్వేషాన్ని, మతోన్మాదాన్ని ప్రచారం చేయడానికి పూనుకొన్న వ్యక్తులను గానీ, సంస్థలను గానీ, వాటి కార్యక్రమాలు తమ దృష్టికి తెచ్చిన తోడనే దానికి సంబంధించిన అధికారులు తీవ్రమైన తర్కలు తీసుకోవాలి. ఈ విషయంలో స్థానికాధికారులు అప్రమత్తంగా వుండేలా ప్రభుత్వం చూడాలి.

2. మత అల్లర్లను మొగ్గలోనే తుంచివేయాలి. ఇలాంటి కల్లోలాలను అణచివేయడం తమ అత్యంత ప్రధానమైన విధులలో ఒకటిగా గుర్తించాలని బాధ్యులైన అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలి. వారు తమ విధి నిర్వహణలో విఫలమైతే వారిని పదవులనుండి తొలగించి, తగిన విధంగా శిక్షించాలి.

3. మత రహిత వాతావరణాన్ని నెలకొల్పడానికి దేశంలోని జాతులన్నీ తమ సందుగలు, ఉత్సవాలలో సంయుక్తంగా వేడుకలు జరపాలి.

4. కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ నియమించిన ఎ. పి. జైన్ కమిటీ సిఫార్సుచేసిన విధంగా దేశంలో మత ప్రాతిపదికపై ఉన్న రాజకీయ పార్టీలను, కొంతమేరకు పైనికవ్యవస్థా తంగల సంస్థలను తక్షణమే నిషేధించాలి.

5. జాతీయ సమైక్యతాన్ని, మత రహిత జాతీయ దృక్పథాన్ని పెంపొందించే విధంగా విద్యావిధానాన్ని రూపొందించాలి.

6. జాతీయ సమైక్యతకు కృషి చేస్తున్న సంస్థలకు ప్రభుత్వం ప్రోత్సాహ ప్రోద్బలాలను ఇవ్వాలి.

7. రాజ్యాంగంలో పేర్కొన్న వాక్స్వాతంత్ర్యాలన్నింటినీ సమానంగా ప్రోత్సహించాలి. ఉద్యమ, తదితర ఏ రూపాల విషయంలోనైనా వివక్ష చూపుతున్నట్లు అందిన ఫిర్యాదులను ప్రభుత్వం తక్షణమే పరిశీలించాలి.

8. ప్రభుత్వోద్యోగాలలో మతాలకూ, మైనారిటీ జాతులకూ సరియైన ప్రాతినిధ్యమివ్వాలి.

9. మత విషయక పరిశోధనా సంస్థలను పెంపొందించాలి.

10. మత సంఘాలతోగానీ, మతతత్వ పార్టీలతోగానీ ఎలాంటి ఎన్నికల ఒప్పందం చేసుకోరాదని ప్రజాస్వామిక రాజకీయ పార్టీలను కోరాలి.

11. మతాల గురించి గానీ, వాటి వ్యవస్థాపకుల గురించి గానీ, ఏ మతాధిపతుల గురించి గానీ దూషిస్తూ ప్రకటనలు చేయడం తీవ్రమైన విషయంగా పరిగణించాలి. ఇలాంటి వాటిపై తీవ్రమైన తర్కలు తీసుకోవాలి.

12. మన రాజ్యాంగం యొక్క మత రహిత వ్యవస్థాన్ని నొక్కి చెప్పేందుకు అధికార కార్యకలాపాల్లో మత సంబంధమైన తంతులు జరపరాదు.

నెహ్రూకు శ్రద్ధాంజలి

భారతదేశంలో మత రహిత ప్రజాస్వామిక లక్ష్యాలకు రూపకల్పన చేసిన జవహర్‌లాల్ మృతికి సంతాపం తెలుపుతూ ఈ సదస్సు శ్రద్ధాంజలి ఘటించింది.

భారతదేశానికి పోప్ రాకను ఆహ్వానిస్తూ ఈ సదస్సు తీర్మానించింది. బొంబాయిలో జరుగుతున్న కాథలిక్ మహాసభకు అభినందన సందేశాన్ని పంపింది.

ఆంధ్ర శాసనమండలి సమావేశ ప్రారంభం

హైదరాబాద్, నవంబరు 30

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సమావేశం నేడు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షతను ప్రారంభమైంది.

సభ కార్య నిర్వహణ కమిటీ సభ్యుల పేర్లను ఆయనప్రకటించారు. కమిటీలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ ప్రకాశరెడ్డి, శ్రీ మర్రి మొహియుద్దీన్, శ్రీ వి. పి. రామారావు వారి ఉన్నారు. వివిధ రాజకీయ పక్షాల నాయకులకు ఆహ్వానిస్తూ అసెంబ్లీ సచివాలయం, శాసనమండలి డిప్యూటీ చైర్మన్, న్యాయశాఖ మంత్రి కమిటీకి కార్యత ఆహ్వానిస్తూ ఉంటారు.

ఆంధ్రప్రదేశ్ భూదాన, గ్రామదాన బిల్లుపై సంయుక్త సెలెక్టు కమిటీ నివేదికను రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నేడు శాసన మండలి సమావేశంలో ప్రవేశ పెట్టారు.

సభా ప్రారంభంలో, ఉమ్మడి మద్రాసు శాసనమండలిలో సభ్యుడు, అనంతపురం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షుడు అయిన శ్రీ జి. వెంకటరెడ్డి మృతికి సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానించారు.

అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య శాసనమండలిలో ఏ ఒక్కవార్తికీ ప్రతిపక్షం అని పిలవదగినంతసంఖ్యాబలం లేదనిప్రకటించారు.

శాసనమండలిలో ప్రస్తుతం కాంగ్రెస్‌కు 80 స్థానాలు; నేషనల్ డెమొక్రాట్లకు 7; కమ్యూనిస్టుపార్టీ 3; కమ్యూనిస్టుపార్టీనుండి చీలిపోయి వేరుపడగా గానీ, ఏ మతాధిపతులు గురించి గానీ దూషిస్తూ ప్రకటనలు చేయడం తీవ్రమైన విషయంగా పరిగణించారు. ఇలాంటి వాటిపై తీవ్రమైన తర్కలు తీసుకోవాలి.

12. మన రాజ్యాంగం యొక్క మత రహిత వ్యవస్థాన్ని నొక్కి చెప్పేందుకు అధికార కార్యకలాపాల్లో మత సంబంధమైన తంతులు జరపరాదు.

బేగంపేట విమానాశ్రయ ఉద్యోగులచే జీతాలనిరాకరణ

హైదరాబాదు, నవంబరు 30

తమకుగల కష్టాలను, ఇబ్బందులను అధికారులు, ప్రజల దృష్టికి తీసుకొని రావటానికై రేపు తమకిచ్చే జీతాలను తీసుకొనుటకు నిరాకరించాలని ఇక్కడబేగంపేటవిమానాశ్రయానికి చెందిన సుమారు 200 మంది పౌర విమాన మానయాన ఉద్యోగులు నిర్ణయించుకొన్నారని, స్థానికయాన ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ రామన్ నేడు తెలియజేశారు.

తిరిగి దారిలోకి తేబడిన అంగారక గ్రహ రాకెట్

అమెరికన్ శాస్త్రవేత్తల కృషి సఫలత

పసాడెనా, నవంబరు 30

నిన్న కొత్తగా దారి తప్పిన 'మారినర్-4' అంగారక రాకెట్‌ని, వైర్లెస్ కంట్రోలు ద్వారా నేడు తిరిగి దారిలోకి తెచ్చామని అమెరికా అధికారులు ప్రకటించారు. అంగారకగ్రహం వైపునరిగాపయనించడంకోసంఅమెరికాదూతల వైర్లెస్ సిబ్బంది 'మారినర్' అనే నక్షత్రం దిశగా సాగిపోవాలని ఉద్దేశించారు. కాని, నిన్న అది పేరొక నక్షత్రం వైపు సాగిపోతున్నట్లు తేలింది. తిరిగి వైర్లెస్ సిగ్నల్స్ పంపి, ఒకటిన్నర గంటల్లో దానిని కానోపస్ దిశగా మరల్చగలిగారు. అంగా సవ్యంగా సాగితే "మారినర్-4 8,000 మైళ్ళ దూరంలో అంగారకగ్రహాన్ని దాటిపోతుందనీ, దానిని దాటడానికి పట్టే 25 నిమిషాలలో కొన్ని చిత్రాలు పోటోలుతీసి భూమిమీదికి ప్రసరిస్తుందనీ అమ్ముతున్నారు.

భద్రాద్రి దేవాలయ పునరుద్ధరణ

పూర్వపు కొలతల మేరకే జరగాలని ప్రభుత్వ ఆదేశం

హైదరాబాదు, డిసెంబరు 1

భద్రాద్రిరామాలయాన్ని పూర్వపు కొలతల మేరకే నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలయ ఉద్ధరణసంఘానికి నోటీసుయిచ్చింది. ఈ నోటీసు అందిన ఒకవారంలోపుగా ఆపని జరగకపోతే, యిచ్చినన్ను కమిటీని రద్దుచేస్తామని తెలియజేయడం జరిగిందని దేవాదాయ శాఖామంత్రి శ్రీ ఆలంపాటి వెంకట్రామయ్య నేడు శ్రీ మొహమ్మద్ తహసీల్ సభా దృష్టికి తెచ్చిన ఒక తీర్మానానికి జవాబిస్తూ తెలియజేశారు.

ఈ ఉద్ధరణ సంఘానికి, మాజీ దేవాదాయ ధర్మాదాయమంత్రి శ్రీ కట్లూరి తుంద్రమౌళి అధ్యక్షులు.

కేరళలో పోటీ పార్టీవారి ఆహార ఆందోళన విరమణ

ఎర్నాకుళం, డిసెంబరు 1

కేరళ రాష్ట్ర ప్రభుత్వమూ, కేంద్రమూ కోరిక మీదట తాము సాగిస్తున్న ఆహార ఆందోళనను ప్రస్తుతానికి నిలిపి వేస్తున్నామని పోటీపార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ నేడు ప్రకటించింది.

కువాయత్ - భారత్ సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 30

భారత, పాకిస్తాన్ తగవా శాంతియుతంగా పరిష్కారంకావాలనే ఆకాంక్షను కువాయత్ యువరాజూ, ప్రధాని అయిన షేక్ సబాఅల్ సలీము అల్ సబా, నేడు వెలువడిన భారత-కువాయత్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. వీరి భారత పర్యటన ముగిసిన సందర్భంలో ఈ ప్రకటన వెలువడింది.

పేతనాల చెల్లింపు బిల్లుపై లోక్‌సభలో చర్చ

న్యూఢిల్లీ, నవంబరు 30

కార్మికులకు జీతాలనుచెల్లించేప్పుడు,దానిలో నుండే ట్రేడ్‌యూనియన్ సభ్యత్వ చందాను మినహాయించు చటం జటిలమైన పని అని లోక్ సభలో నేడు కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య అన్నారు.

వేతనాల చెల్లింపు బిల్లుపై జరిగిన తర్కకు శ్రీ సంజీవయ్య సమాధానమిస్తూ. ఈ ప్రతిపాదన చేసిన శ్రీ ఎన్. ఎమ్. జోషీ మొదట తన కార్మిక సంస్థయైన ఎ. ఐ. టి. యు. సి.చే అంగీకరింప చేయాలని అన్నారు.

కేంద్ర ట్రేడ్ యూనియన్ సంస్థలు అంగీకరించదలిచే ఆ కార్యక్రమాన్ని చేపట్టడం సాధ్యపడదని మంత్రి చెప్పారు.

కాంట్రాక్టు లేబరు పద్ధతిని రద్దు చేసేందుకు త్వరలోనే ఒక చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది అని శ్రీ సంజీవయ్య తెలిపారు. ఈ సమస్యను దీర్ఘంగా 9, 10 తేదీలలో సమావేశమయ్యే స్టాండింగ్ లేబరు కమిటీ పరిశీలిస్తుందని ఆయన అన్నారు.

అంతకుముందు సభలో బిల్లును ప్రవేశపెడుతూ శ్రీ సంజీవయ్య. అసలు చట్టం యొక్క పరిధిని విస్తృతంచేయటం ఈ బిల్లు లక్ష్యమని అన్నారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎన్. ఎమ్. జోషీ ప్రసంగిస్తూ, ఫ్యాక్టరీ చట్టం వర్తించని పారిశ్రామిక సంస్థలకు కూడ ఈ బిల్లును విస్తరింపచేయాలని డిమాండ్ చేశారు. ఆ ఎత్తుగడ భవననిర్మాణంలోను, తదితర వాటిలోను పనిచేసే కార్మికులకు ఈ బిల్లువల్ల కలిగే ప్రయోజనాలు అందగలవని ఆయన అన్నారు.

గృహ నిర్మాణానికై కార్మికులకు రుణ సౌకర్యాలను కల్పించాలని శ్రీ జోషీ కోరారు. కార్మికుడు ఉద్యోగ విరమణ చేసిన తరువాత ప్రావిడెంట్‌ఫండ్‌ను చెల్లించే విషయమై గడువు పెట్టాలని, ఆ గడువులోపల కార్మికునికి అది చెల్లించాలని కూడ శ్రీ జోషీ సూచించారు.

శ్రీ ఆనందనంబియార్ ప్రసంగిస్తూ, ఈ బిల్లు అభివృద్ధికరమైనదేనని అన్నారు. అయితే దీనిలోని కొన్ని అంశాలు కార్మికుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్నాయన్నారు.

ఈ చట్టాలిలోకోషెడ్‌లకు కూడ వర్తింప చేయాలనిఆయన డిమాండ్ చేశారు.

కార్మికులకు పీఎఫ్ చందాలను మంజూరు చేయటంకాక, వారికి సరియైన, న్యాయమైన వేతనాలను చెల్లించేందుకు ప్రభుత్వం తర్కలు గైకొనాలని శ్రీ నంబియార్ అన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ హెడా ప్రసంగిస్తూ బిల్లును బలపరచారు.

10 మంది లేక అంతకంటే ఎక్కువమంది కార్మికులు పనిచేసే ఫ్యాక్టరీలకు ఈ బిల్లును వర్తింపచేయాలని జనసంఘ సభ్యుడు శ్రీ కటారి అన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ తులసీదాస్ జాదవ్ ప్రసంగిస్తూ,ప్రావిడెంట్ ఫండ్‌ను దుర్వినియోగ పరచకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒకవేళ ఏదైనా ఫ్యాక్టరీ దివాళా తీసే సమయంలో కార్మికులకు రావలసిన మొత్తాలను మొదట చెల్లించాలని కూడ ఆయన డిమాండు చేశారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎ. పి. శర్మ ప్రసంగిస్తూ, రైల్వే ఉద్యోగులు తప్పు చేసే సమయంలో వారి జీతాలలో కోత పెట్టేందుకు అధికారాన్నిచ్చే అంశాన్ని వ్యతిరేకించారు.

దీనిని ఆధారంగా తీసుకొని అధికారులు తమ అధికారాన్ని దుర్వినియోగపరిచే అవకాశముందని ఆయన హెచ్చరించారు.

ఆహార సంక్షోభానికి వర్తకుల బాధ్యత

ముఖ్యమంత్రి ప్రసంగం

హైదరాబాద్, నవంబరు 30

ఆంధ్రప్రదేశ్ వాణిజ్యమండలి మాసపత్రికకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి నే డిక్కడ ప్రారంభోత్సవం చేస్తూ ఆంధ్రదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి వ్యాపారస్తులు పూనుకోవాలనీ ఆహార ధాన్యాల ధరలను నిర్ణయించిన దానికంటే పెరగకుండా చూడాలనీ అన్నారు.

దేశంలో మొత్తం 3 కోట్ల 50 లక్షల టన్నుల వరి సంపదనీ, అంటే కొన్ని లక్షల టన్నులు మాత్రమే తక్కువ అయిందనీ, అందుకు ఇటీవల విద్యుం గురించి ఇంత చిక్కు తిరిగివిర్చడవలసిన అవసరంలేదన్నారు. వర్షములు ఇందుకు జరిగిన గందరగోళానికి అంతా కాకపోయినా కొంతవరకు బాధ్యత వహించవలసి ఉంటుందని అన్నారు.

నాగార్జునసాగర్ ఆశ్వన్ డామ్‌ల సమానపాయా

ఐక్యఆరబ్ రిపబ్లిక్ రాయబారి అభిప్రాయం

హైదరాబాద్, నవంబరు 30

ఐక్యఆరబ్ రిపబ్లిక్ రాయబారి మహమ్మద్ హసన్ ఎల్ జబ్యాన్ నే డిక్కడ భారత ఐక్యఆరబ్ రిపబ్లిక్ సంఘం ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ నైలునదిపై నిర్మించుతున్న ఆశ్వన్‌డామ్‌తో నాగార్జునసాగర్ పరిశోల్చదగిందిగా ఉన్నదని అన్నారు. కతాబ్దాలుగా ఉభయ దేశాలమధ్య స్నేహసంబంధాలు కొనసాగుతూ వచ్చాయనీ ఇప్పుడు మూతన జాగరిక దేశాలుగా అవిర్భవించుతున్న సమయంతోకూడా అదే స్నేహాన్ని కొనసాగించుతున్నదని అన్నారు.

తూర్పుపాకిస్తాన్ శరణార్థులకు పునరావాస సౌకర్యాలను కల్పించే విషయమై రాజకీయ అతీతంగా అన్నిపార్టీలు పూనుకోవాలని పునరావాసశాఖామంత్రి శ్రీ త్యాగి నేడు లోక్ సభలో విజ్ఞప్తి చేశారు.

బ్రిజ్‌విల్లి కాంగో

(శీర్షిక చేరి తరువాయి)

సివిల్ సర్వెంట్సు కాన్ఫెడరేషన్, పోస్టల్ ఉద్యోగుల కాన్ఫెడరేషన్ అనే పేరు పేరు కేంద్ర కార్మిక సంస్థ ఉండేవి.

"కార్మిక వర్గంలోని యీఅనైక్యత, దేశం తిష్ఠవేసివున్న పి డి కే పెట్టుబడిదారీ వర్గానికి ఎంతో లాభసాటిగా వుండేది. దేశ రాజకీయ స్వాతంత్ర్య రక్షణకూ, ఆర్థిక స్వాతంత్ర్యం పెంపొందించుకోవడానికి కార్మిక వర్గం జరిపే కృషికి యీ అనైక్యత తీవ్రమైన ప్రతిబంధకంగా వుండేది. ఈ పరిస్థితిని యిటీవలే కొంత నడ్డబాటు చేసుకోగలిగాము. దేశంలోని బలిగు ప్రధాన కేంద్ర సంస్థలను విలీనం చేసి కాంగోలీస్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్‌యూనియన్స్ అనే సంస్థను యేర్పాటు చేసుకున్నాం. ఇది యీ సంవత్సరం మార్చిలోనే జరిగింది. పశ్చిమ యూరప్ కాథలిక్ కైస్తవ కార్మిక సంఘాల సలహా బలిలో వున్న ఆఫ్రికన్ కాన్ఫెడరేషన్ ఆఫ్ క్రిస్టియన్ వర్కర్స్ నాయకులు మాత్రమే యింతవరకు యీ సమైక్యతను వ్యతిరేకిస్తున్నారు.

కార్మికోద్యమం పాత్ర

"మా దేశజీవితంలో కార్మికోద్యమం చాలా ప్రధానమైన పాత్రను నిర్వహించుతూ వుంది. ఉదాహరణకు విదేశగుత్తపెట్టుబడిదారీ వర్గాల చెప్పుచేతల్లో మెలిగే పుల్‌బర్టయూలా అధ్యక్ష పరిపాలనను అంతమొందించడానికి 1963 ఆగస్టులోజరిగిన తిరుగుబాటుకూ కార్మికోద్యమమే నాయకత్వం వహించింది. ఆగస్టు 15 న 30 కార్మికసంఘాలప్రతినిధులు అధ్యక్ష భవనంలో సమావేశమైఅల్బార్జో-మసాంబ్-దిబాట్ అధ్యక్షతన నూతనశాస్త్రీయక ప్రభుత్వాన్ని యేర్పాటు చేసి యూలూ పరిపాలనకు స్వస్తి చెప్పారు. ప్రస్తుతప్రభుత్వ అధ్యక్షుడు ఆయనే. ఈ ప్రభుత్వంలో కార్మికోద్యమం కీలక పాత్ర వహిస్తున్నది.

"రాజధానిలో అధికారాన్నిహస్తగతం చేసుకున్న వెనువెంటనే కార్మికోద్యమ ప్రతినిధులు దేశంలో వివిధ ప్రాంతాలకు వెళ్ళి తమ విప్లవ లక్ష్యాన్ని ప్రజలకు వివరించుకూజాతీయసాధనకు ఎన్నికలకోసం, నూతన ప్రజాస్వామిక రాజ్యాంగంపై జనవాక్య సేకరణకోసం సన్నాహాలు జరిపారు.

"అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో అనివార్యమైన యీ కర్తవ్యాన్ని మేము నిర్వర్తించాం. దేశ ప్రజలలో అత్యధిక పరిజ్ఞానులను మాకు సముఖంగా మార్చుకోగలిగాం. డిసెంబరు 22 వ తేదీన ఎన్నికైన కొత్త పార్లమెంటు, కొత్త ప్రభుత్వమూ యేర్పడ్డవి.

క్లిష్టమైన సమస్యలు

"మారిన నాయకత్వానికి అడు గడుగునా అనేక క్లిష్ట సమస్య లెదురైనవి. మాదేశంలో తలసరి సగటు ఆదాయం అతి స్వల్పం. కాగా జీవన వ్యయం మాత్రం చాలా హెచ్చు. వేలాది మంది నిరుద్యోగులున్నారు. వారికి ఆటు పరిశ్రమల్లో గానీ, యితువ్యవసాయంలో గానీ పనులేవు. వ్యవసాయోత్పత్తిని పెంచడం, రైతాంగానికి సరవమైన ధరలు గిట్టుబాటయ్యే లా చేయడం, విదేశాలలో మార్కెట్లు సంపాదించడం, రోడ్లు, వంతెనల నిర్మాణం మొదలయిన సమస్యలను మా ప్రభుత్వం పరిష్కరించవలసి వచ్చింది. మా దేశంలో నిరక్షరాస్యుల సంఖ్య చాలా హెచ్చు. ఆదుకోసం గూడా పెద్ద ఉద్యమం ప్రారంభించాల్సి వచ్చింది. ఈ క్లిష్టమైన సమస్యలన్నింటి పరిష్కారంలోనూ మా కార్మిక సంఘాలు ప్రభుత్వంలో సహకరిస్తున్నవి.

"1965 లో మా మధ్యతరగతి గమనిస్తూంది. కార్మిక ప్రజల నవి పరిస్థితులను వారి పంచిమాన్ని గణనీయంగా అభివృద్ధి చేయగలమని ఆశిస్తున్నాం. దేశంలో పుట్టుత్తిని, కార్మికుల ఉత్పాదక శక్తినీ పెంపొందించినప్పుడే ఇదు సాధ్యమవుతుంది. వచ్చేసంవత్సరం బడ్జెట్‌లో మూడింట రెండువంతులను దేశ అభివృద్ధికి కేటాయించాలని మా ప్రభుత్వం యోచిస్తున్నది.

పరిపాలనా వ్యయం

"ఒక్క ఉదాహరణ చెబుతాను అధ

టిబెట్ పట్ల ప్రభుత్వ వైఖరిలో మార్పు?

రాజ్యసభలో ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, డిశంబరు 1

టిబెట్ ప్రజల ప్రాథమికహక్కులు, వ్యక్తి స్వాతంత్ర్యాలకు సంబంధించిన ఎలాటితీర్మానాన్నైనా బ్రాసలో భారతదేశం బలపరచగలదని నేడు రాజ్యసభలో ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ప్రకటించారు

టిబెట్టు సమస్యపై భారతదేశ వైఖరిలో మార్పు వచ్చిందా అన్న ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పి నిరాకరించారు మానవ హక్కులు విషయంలో భారతదేశం ఎల్లప్పుడూ నిర్దిష్టమైన వైఖరినే అవలంబిస్తూ వచ్చిందని ఆయన అన్నారు.

టిబెట్టుపై చైనా సార్వభౌమాధికారాన్ని భారతదేశం గుర్తించిన విషయం పాఠకులకు విదితమే.

శ్రీ రామసింగ్ అడిగిన ప్రశ్నకు విదేశ వ్యవహారాలశాఖ సహాయ మంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ సమాధానమిస్తూ, "అణగద్రొక్కబడి, దుర్భరమైన కష్టాలు పొందుతున్న టిబెట్టు ప్రజలపట్ల భారతదేశానికి సానుభూతి"ఉన్నదని చెప్పారు

నిబిస్సిన్స్, వికరగువా సాల్వడార్ దేశాలు నేడు ప్రారంభమైన బ్రాస సర్వసత్య సమావేశం ఎజెండాలో టిబెటు సమస్యనుకూడా చేర్చాలని ప్రతిపాదించాయి. అయితే ఈ సమస్యను పరిశీలించేదీ లేనిదీ సర్వసత్య సమావేశం నియమించే కమిటీ సిఫారసులపై ఆధారపడి వుంటుంది.

భూపేష్ ప్రశ్న

శ్రీ భూపేష్‌గుప్త మాట్లాడుతూ, టిబెట్ సమస్య చైనా అంతరంగిక వ్యవహారమనీ, ప్రస్తుతం ఈ సమస్యపై బ్రాసలో భారతదేశం, అనుసరించేవైఖరిపట్ల అసియా, ఆఫ్రికాదేశాలలో ఏర్పడబోయే అభిప్రాయాలను దృష్టిలోనికి తీసుకుంటారా? అని ప్రశ్నించారు. ఈ సమస్యను ఎలాంటి పక్షపాతంతో చేపట్టినా చైనాకు, భారతదేశానికి గల విభేదాల దృష్ట్యానే భారతదేశం ఈ సమస్యపై ఇలాంటి వైఖరిని అవలంబిస్తున్నదని భావించబడుతుందన్నారు. అందువల్ల టిబెట్టుసమస్యపై మన వైఖరిని స్పష్టీకరించడానికి బ్రాసలోని భారత ప్రతినిధికి సూచన లివ్వడంలో అంతర్జాతీయంగా దీనివల్ల కలిగే ప్రభావాలను దృష్టిలోకి తీసుకొంటారా? అని ప్రశ్నించారు. శ్రీ గుప్తా ప్రసంగిస్తూ వుండగా అనేక మంది సభ్యులు మధ్యలో అడ్డుసవాళ్ళు విసిరి అత్యంతరం కలుగజేశారు.

దీనికి శ్రీమతి లక్ష్మీమీనన్ సమాధానమిస్తూ, ఇది మానవుల ప్రాథమిక హక్కులకు సంబంధించిన సమస్య అనీ, భారతదేశం ఎల్లప్పుడూ టిబెట్టులో గానీ, లేదా ఎక్కడైనా గానీ మానవుల ప్రాథమిక హక్కుల రక్షణకే నిలబడుతుందనీ అన్నారు

దీనికి ముందు శ్రీ రాంసింగ్ మాట్లాడుతూ, టిబెట్టు సమస్యపై భారతప్రభుత్వం ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని సమీకరిస్తుందా? అని ప్రశ్నించారు.

దీనికి శ్రీమతి లక్ష్మీమీనన్ సమాధానమిస్తూ, ఈ విషయంలో భారత ప్రభుత్వ వైఖరే మిటో బ్రాసలోని సభ్యదేశాలకు స్పష్టంగా తెలుసు నన్నారు.

శ్రీ ఎ. డి. మణి: టిబెట్టులో మానవ హక్కులు అంతరించి పోవడంపై బ్రాసలో చర్చను భారతదేశం ప్రోత్సహిస్తుందా?

ప్రధాని: ఈ అంశం మానవ హక్కులకు సంబంధించింది. ఈ సందర్భంలోటిబెట్టుపైచర్చ లేవనెత్తబడే ఎత్తంలో చర్చనుప్రోత్సహించినా, ప్రోత్సహించకపోయినా ఈ విషయంపై భారత ప్రభుత్వం తప్పనిసరిగా తన అభిప్రాయాన్ని వ్యక్తీకరిస్తుంది

శ్రీ రామచంద్రన్: సభ్యులకు ఇచ్చిన సమాధానాలనుబట్టి టిబెట్టు విషయంలో స్వల్పమాత్రంగానైనా భారత ప్రభుత్వ వైఖరిలో మార్పువచ్చినట్లు గోచరించడం లేదా?

ప్రధాని శ్రీ శాస్త్రి: లేదు. మానవహక్కుల విషయంలో మనం ఎల్లప్పుడూ ఇది అభిప్రాయాన్ని కలిగివున్నాం మన విధానానికి అనుగుణ్యంగానే ఈ ప్రతిపాదనను మనం బలపరుస్తున్నాం.

శ్రీ ఆర్. సి. నిస్సా: ఈ ప్రతిపాదన తర్వాత వచ్చేరా బ్రాస. జనరల్ కమిటీ సిఫారసు చేయడానికి ప్రభుత్వం ఏ తర్కంను తీసుకుంటున్నది?

శ్రీమతి లక్ష్మీమీనన్: ఈ కమిటీలో భారతదేశం సభ్యురాలుగా ఉంటుందని అనుకోను. బ్రాసలోని వివిధ కమిటీల చైర్మన్లు మాత్రమే ఈ కమిటీలో ఉంటారు

పంజాబ్ కమ్యూనిస్టు మహాసభ సమాప్తం

జలంధర్, నవంబరు 30

5 రోజులపాటు జరిగిన పంజాబ్ కమ్యూనిస్టు పార్టీ 8 వ మహాసభ భారత కమ్యూనిస్టు పార్టీ ముసాయిదా కార్యక్రమాన్ని మొన్న ఏకగ్రీవంగా ఆమోదించింది

మహాసభ తొలిరోజు రాష్ట్రసమితి కార్యదర్శి శ్రీ అవతార్ సింగ్ మల్‌హోత్రా, రాజకీయ నిర్మాణ నివేదికను ప్రవేశపెట్టారు మాత్ర బద్ధంకాని, అవకాశవాద ప్రతి పక్షాల ఐక్య సంఘటనను కమ్యూనిస్టు పార్టీ తీవ్రతిరస్కరించాలని ఆయన అన్నారు.

అక్రమంగా విధించిన పన్నులకు, లంచగొండితనానికి, అధికధరలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ పెద్ద ఎత్తున పోరాటాలు జరపడంతో ప్రజాసీకంలో పార్టీప్రతిష్ఠ ఇనుమడించిందని ఆయన తెలిపారు. దీనివల్లనే సంయుక్త సోషలిస్టుపార్టీని కలుపుకోగలమని ఆయన వెల్లడించారు.

ఐక్య సంఘటన సమావేశం తిరిగి డిసెంబరు 8 వ తేదీన ఎర్నాకులంలో జరుగుతుంది. ఆ సమావేశంలో ఏపార్టీకి ఎన్నెన్ని సీట్లు కేటాయించవలసిందీ నిర్ణయిస్తారు.

అన్ని రంగాలలో అధికోత్పత్తి

ప్రధానిశాస్త్రి ప్రసంగం

న్యూఢిల్లీ నవంబరు 30

దేశరక్షణశక్తిని పటిష్టంచేయాలని, అన్ని రంగాలలోను అధికోత్పత్తి సాధించాలనీ ప్రధాని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి ఇక్కడకు యాభై మైళ్ళ దూరంలో గల భివోనీ గ్రామంలో ఏర్పాటు చేయబడిన ఒక బహిరంగసభలో మాట్లాడుతూ ప్రజలను కోరారు.

"భారతదేశంఅంతరంగికంగాను, వెలుపలా అనేక సమస్యల్ని ఇవ్వడు ఎదుర్కొంటూంది శత్రువులు మన సరిహద్దులవద్ద పొంచి వున్నారు

'సరిహద్దువద్ద గల తన సైనిక శక్తిని పెంచటానికి చైనా నిరంతరం కృషిసల్పుతూనే వుంది. కాని మనం దేనికీ భయపడేది లేదు' అని శ్రీ శాస్త్రి అన్నారు.

"అయితేఅవసరమైతే శత్రువును ఎదుర్కొనటానికి మనం సమైక్యంగా నిలబడాలి. వ్యవసాయ ఉత్పత్తుల్ని అధికం చేయాలి అని అన్నారు.

భారత దేశ రక్షణ శక్తిని గురించి ప్రస్తావిస్తూ శ్రీ శాస్త్రి, మనసైనిక శక్తిని రక్షణపాటవాన్ని పెంపొందించుకొనడానికి అధునాతనమైన ఆయుధాలను ఉత్పత్తిచేస్తున్నామనీ ఇతర దేశాలనుండి సైనికావసరాలకు సహాయాన్ని తీసుకొంటున్నామని అన్నారు, అయితే వీటితో పాటు వ్యవసాయక, పారిశ్రామిక ఉత్పత్తుల అభివృద్ధినూడా చాలా అవసరమని నొక్కి చెప్పారు.

చైనా అణుబాంబు పాటవపరీక్ష విషయమై ప్రస్తావిస్తూ, అణుబాంబు పరీక్ష జరిపిన తరువాత చైనా పూర్తిగా ఒంటరిదై పోయి దని తెలిపారు

అణుయుద్ధాన్నుండి ప్రపంచాన్ని కాపాడేందుకు అణ్వస్త్రాల ఉత్పత్తిని, వాటిని ఉపయోగించటాన్ని తిరస్కరించే ప్రపంచంలోని అన్నిదేశాలు, అణ్వాయుధాల ఉత్పత్తికి, ప్రయోగాలకి వ్యతిరేకంగా నిలబడి ప్రచారం చేయాలని శ్రీ శాస్త్రి కోరారు.

ప్రభుత్వం నిర్ణయించిన ఆహారధాన్యాల ధరల గురించి మాట్లాడుతూ, రైతులు తమ ఆహార ధాన్యాలను ప్రభుత్వానికిగాని, సహకార సంఘాలకుగాని, వర్తకులకుగాని, ఎవరికి అమ్మినా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మవలసిందని చెప్పారు

ప్రధాని శ్రీ శాస్త్రి అంతకుముందు తన గ్రామ సమీపాన వున్న ఒక ఇంటర్ మీడియేట్ కాలేజీలో సైన్సు విభాగానికి ప్రారంభోత్సవం చేశారు ఖాదీ గ్రామోద్యోగ పారిశ్రామిక సంఘం ఏర్పాటు జేసిన ఎగ్జిబిషన్‌ని తిలకించారు అక్కడ వీరికి కొన్ని టిబెటన్ కళా ఖండాలను మరికొన్ని ఇతర వస్తువుల్ని సమర్పించారు

హాల్డేన్ భౌతికకాయం

వైద్యపరిశోధనకువినియోగం

తిరువనంతపురం, డిశంబరు 1

హాల్డేన్ మృతదేహాన్ని నేటి సాయంత్రం కాకినాడ వైద్యకళాశాలకు ప్రత్యేకవాహనంలో తీసుకొని వెళ్లారు మరణానంతరం తన శవాన్ని వైద్య పరిశోధనకు ఉపయోగించవలసిందిగా ప్రొ॥ హాల్డేన్ కోరారని ఆయన సన్నిహితులు చెప్పారు.

ఆయన జీవిత సహభాగిని, శ్రీమతి హెలెన్ ప్రసిద్ధ హాల్డేన్ కూడా విజ్ఞాన శాస్త్రంలో కృషి చేసినవారు. ఆమె. ఆయన సహచరులు ఆదాయిని అదేశాన్ని. ఆశయాన్ని రుజువు తప్పకుండా పాటించారు ఆయన భౌతిక కాయానికి ఎలాంటి అంతిమ సంస్కారాలూ జరపకుండా అతి నిరాడంబరంగా కాకినాడ వైద్య కళాశాలకు తరలించారు.

(మలేరియా నిరోధక కార్యక్రమనిపుణుడు హాల్డేన్ మిత్రుడు అయిన పోలంపల్లి వాస్తవ్యులు డాక్టర్ మీరాఖాన్ కొద్దిరోజుల క్రితమే ఆయనను కలుసుకున్నారు. అప్పుడు హాల్డేన్ వెల్లడించిన కొన్నిమేరకే ఆయన భౌతిక కాయాన్ని కాకినాడ వైద్య కళాశాలకు అప్పగించటం జరిగినట్లు తెలుస్తున్నది.)

ప్రొఫెసర్ సత్యేన్‌బోస్ సంతాపం

ప్రొఫెసర్ హాల్డేన్ మరణవార్త తనకు తీరని సంతాపాన్ని కలిగించిందని, ఆయన మరణంతో ప్రపంచం ఒక ప్రసిద్ధశాస్త్రవేత్తను కోల్పోయిందని, భారతదేశం ఒక ప్రియతమ మిత్రుని పోగొట్టుకొన్నదని ప్రసిద్ధ శాస్త్రవేత్త శ్రీ సత్యేన్‌బోస్ సంతాప సందేశాన్ని పంపిస్తూ తెల్పారు భారతదేశంలోని పలువురు యువకులు హాల్డేన్ సహకారంతో శాస్త్ర పరిశోధనలు కొనసాగిస్తారని ఆయన అన్నారు.

జీవిత సంగ్రహం

జాన్‌బర్డన్ సాండర్సన్ హాల్డెన్ 1892 లో ఇంగ్లాండులో జన్మించాడు. 1957 లో భారతదేశం వచ్చారు.

మనదేశ పౌరసత్వం స్వీకరించి, యిక్కడ స్థిరపడిపోయాడు. 1961 సంవత్సరం వరకూ ఆయన కలకత్తాలోని ఇండియన్ స్టాండర్డు సంస్థలో పనిచేశారు. సంస్థ నిర్వాహకులతో వచడ ఆ వుద్యోగానికి స్వస్తి చెప్పాడు.

1962 ఆగస్టులో ఒడిస్సా వచ్చాడు. ఆయన ప్రోత్సాహంతోనే రాష్ట్ర ప్రభుత్వం భువనేశ్వర్‌లో బయోమెట్రి (జీవశాస్త్రసిద్ధాంతానికి సంబంధించిన అంశాలకు గణాంకవర్తన వర్తింపు) ప్రయోగశాలను యేర్పాటుచేసింది. ఆయనే ఆ ప్రయోగశాలకు అధ్యక్షుడుగా వుండేవారు.

భారతదేశంలో స్థిరపడిన తరువాత ఆయన అతినిరాడంబరంగా తెల్లవిడుంగీ, జుబ్బాధరిస్తూ వుండేవారు.

గత సంవత్సరం నవంబర్‌లో ఆయన స్వదేశంవెళ్లి పుట్టుకురుపు వ్యాధికి శస్త్రచికిత్స చేయించుకొన్నారు. ఆ చికిత్స అనుభవంపై ఒక గేయం కూడ రాశారు.

మరణించేముందు కొద్దిరోజుల నుండి ఆయన మంచంలోనేవుంటూవచ్చారు. అంతిమ గడియల్లో అపస్మారస్థితిలోవున్నారు.

డాక్టర్ హాల్డేన్ 800 కు పైగా వైజ్ఞానిక వ్యాసాలను ప్రకటించారు. అతిపిలువైన విజ్ఞాన శాస్త్ర గ్రంథాలను సేకరించి పెద్ద గ్రంథ భాండాగారాన్ని యేర్పాటుచేసుకున్నాడు

సహకార బియ్యం మిల్లుల నిర్మాణానికి ఆర్థిక సహకారం

న్యూఢిల్లీ నవంబరు 30

దేశంలో సహకార బియ్యంమిల్లుల నిర్మాణానికై నూటికి నూరుపాళ్ళు ఋణాన్ని ఆర్థిక సహాయంగా ఇవ్వటానికి జాతీయ సహకార అభివృద్ధి కార్పొరేషన్ నిర్ణయించింది.

బాబూరావ్‌చిరాయ్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా సమాజనికాస కేంద్రాలమంత్రి శ్రీ బి ఎస్ మూర్తి పై విధంగా సమాధాన మిచ్చారు.

దానిపై వేసిన ఉప ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ, ఈ మిల్లుల స్థాపనకు గాను యంత్రాలను దిగుమతి చేసుకోవాలనీ ప్రభుత్వం అనుకోవటంలేదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ ఋణాలు ఇస్తామనీ, ఆ ప్రభుత్వాలు అంగీకార మయితే ఈ సంస్థల వాటాల పెట్టుబడిలో భాగస్వాములు కావచ్చునని ఆయన అన్నారు.

దీనియొక్క ధర ఒక్కొక్కటి లక్ష మంది రెండు లక్షల రూపాయల వరకు ఉండవచ్చునని ఆయన తెలిపారు.

శాస్త్రి, కామరాజ్ భేటీ

న్యూఢిల్లీ, నవంబరు 30

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజనాడార్ నేడు ప్రధాని శాస్త్రితో 45 నిమిషాలసేపు సంభాషణలు జరిపారు. ఆహారం, యు ఏ, శేరళ సమస్యలను గురించి వీరిద్దరూ చర్చించారని అనుకుంటున్నారు.

ఆశ్రిత పక్షపాతం, అవినీతి అంతులేకుండా ఉన్న పాలన

శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఖండన

హైదరాబాద్, డిసెంబరు 1

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రతిపక్షాలు సంయుక్తంగా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు చర్చను ప్రారంభిస్తూ చేసిన ప్రసంగంలో మరికొన్ని భాగాలను దిగువ యిస్తున్నాం.

అధిక ధరలకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనోద్యమాలను వివరిస్తూ శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఈ విధంగా అన్నారు.

'ఆగస్టు నెలలో ఆహార కొరతకు అధిక ధరలకు వ్యతిరేకంగా బ్రహ్మాండమైన ఉద్యమాలు జరిగాయి. ధాన్యం దొంగమార్కెట్ల వద్ద ధ్వంసకులు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద జరిపిన ఈ సత్యాగ్రహం ప్రజలను ఆకర్షించింది. మొత్తం 57 కేంద్రాలలో 16 వేల మంది సత్యాగ్రహం చేశారు. ఆగస్టు 27 వ తేదీన 15 వేల మంది కార్మికులు ప్రదర్శన జరిపారు, పెద్దెంబరు 26 వ తేదీన భారత బంద్ పాటించడం జరిగింది హైదరాబాద్‌లో 20 వేల మంది కార్మికులు 51 ప్యాక్టరీలనుండి వచ్చి విరసన ప్రదర్శనలు జరిపారు, గుంటూరులో 20 వేలమంది నిరసనప్రదర్శనలు జరిపారు. ప్రజలు ఇలాగాంతియుతంగా ప్రదర్శనలు జరుపుతూంటే మార్కాపురంలో కాంగ్రెస్ వాదులు మద్దతుతో పోలీసులు దౌర్జన్యకాండకు, కాల్పులకు గూడా దిగారు అక్కడి ప్రజల దొంగ నిల్వలను బైటపెట్టడమే పోలీసుల చర్యకు కారణం. కమ్యూనిస్టు కార్యకర్త శ్రీ పూల సుబ్బయ్యను అమర్యాదకరంగా, దౌర్జన్యంగా దొక్కా కాలుపట్టుకొని పోలీసులు మోటారు వేన్‌లో కూలివేశారు. ప్రజలు చెదిరిపోడానికి నిరాకరిస్తే మళ్ళీ ఆ పోలీసులే అయనను దౌర్జన్యంగా బైటికిలాగి ప్రజలను కాంతిపరచవలసిందని అడ్డాసి చారు. పోలీసుల ప్రవర్తన ఇంత దారుణంగా ఉంటే ఈ కాల్పులపై న్యాయ విచారణ జరిపించాలని కూడా ప్రభుత్వం భావించడంలేదు. అసలు ఇక్కడ కాల్పులు జరుపవలసిన అవసరం ఉందా అన్న విషయం కనుగొనడానికి ప్రభుత్వం పంపిన్దం కావడంలేదు.

గుంతకల్లు కాల్పులు

గుంతకల్లులో ఇంకా మరీ ఘోరంగా పరిస్థితులు పరిణమించాయి. రైల్వే కార్మికులు ఇతర కార్మికులు, పేదప్రజలు ఇప్పటికే వారం పది రోజులుగా బియ్యం దొరకక నానా అవస్థలు పడుతున్నారు. ఒకే ఒక గోదాములో బియ్యం ఉన్నాయి. ప్రజలు అక్కడకు వెళ్ళి బియ్యం అడిగారు. లేవన్తే బియ్యం అమ్మకాము నిలిపివేశారు. అకలి మన్న ప్రజలను వారి ఆకలిని ఒకరోజు వాయిదా వేయమని ఏ విధంగా చెప్పారో దురూహ్యం. రాత్రికి రాత్రి ఆ బియ్యం ఆ గోదాము నుండి మటుమాయం కాకుండా పోలీసులను కాపలా పెడితే ప్రజలు సంతృప్తిపడేవారు. ఈ పరిస్థితి మరోచోటికి వర్తకులు తరలించేస్తారని ప్రజలు అనుమానించి అక్కడనుండి బియ్యం కొనుక్కోకుండా తిరిగి వెళ్లిపోడానికి నిరాకరించారు తుపాకులకారణానికి పోలీసులు తుపాకులు కాల్చారు పరిణామంగా నల్గురు మరణించారు. ముగురు గాయపడ్డారు అయినప్పటికీ న్యాయవిచారణజరుగలేదు ఆహార సమస్యను ఈ విధంగా కాల్పులతో పరిష్కరించడానికి ఆహారమంత్రి పూనుకుంటున్నారు.

అసలు దొంగవర్తకులపైన, అక్రమ నిల్వదారులపైన ప్రభుత్వం ఎందుకు దర్యాప్తు సుకోదు? కమ్యూనిస్టులపై చిత్రం వచ్చినట్లు దేశరక్షణ చట్టాన్ని ప్రయోగించుకున్న ప్రభుత్వం వీరిపై ఎందుకు ప్రయోగించదు? మంగళగిరిలో 570 బస్తాల బియ్యం దొంగతనంగా బైటికి చేరవేస్తుంటే ప్రజలు పట్టుకున్నారు. కాని యింతవరకు వారిపై ఎటువంటిదర్యాప్తీ తీసుకోలేదు.

గుత్త వ్యాపారులను ధనిక వర్తకులను ప్రభుత్వం ఏ విధంగా అభిమానించి వారికి సౌకర్యాలు కల్గిస్తున్నారో మరో "ఉదాహరణ చూడాం" కేంద్ర ప్రభుత్వం పంచదార బస్తాకు రెండు రూపాయలు కమిషన్ నిర్ణయిస్తే హైద్రాబాద్ కలెక్టరు బస్తాకు రు. 2.75 చొ॥ 18 వేల బస్తాలకు కమిషన్ నిర్ణయించి రు 18 వేల రూపాయల భారం అదనంగా చేహార్పిపెట్టారు.

బంజరుభూముల పంపకం సమస్య

బంజరు భూముల పంపకానికి ప్రభుత్వం తిరస్కరిస్తూ వచ్చింది 1964 ఫిబ్రవరిలో 20 జిలాలలో 140 కేంద్రాలలో దాదాపు 1 లక్ష 50 వేలమంది సత్యాగ్రహోద్యమంలో పాల్గొన్న తరువాత ప్రభుత్వం తమ పాత నిర్ణయాలను మార్చుకుంది అయినప్పటికీ ఈనాటికీ బంజర్ల పంపకం శీఘ్రగతిని అమలు జరుపడంలేదు. బంజర్లను సంచితేకాని ఆహారోత్పత్తి పెరగదని ప్రభుత్వము గుర్తించడం లేదు.

ఆంధ్రదేశంలో పన్నులభారం ఏ విధంగా పెరిగిందో చూదాం. కేంద్రప్రభుత్వం 38 కోట్లు విధించదని అంచే. రు 55 కోట్లు విధించారు. 1956-57 లో భూమిశిస్తు 7 కోట్ల 51 లక్షల నుండి 19 కోట్ల 65 లక్షలకు పెరిగింది. అమ్మకం పన్ను 5 కోట్ల 99 లక్షల నుండి 17 కోట్ల 30 లక్షలకు పెరిగింది. రాబోయే ప్రణాళికలో రు 60 కోట్లు అదనపు పన్ను విధిస్తారని అనుకుంటున్నారు. ఈ పన్ను ఎవరి మీదపడుతుందని నేను అడుగుతున్నాను అసలు ఈ పన్నుల విధానాన్ని సమూలంగా మార్చివేస్తే తప్ప మనదేశం పురోభివృద్ధి చెందదు

ప్రభుత్వ కార్మిక విధానం చాలా దారుణంగా ఉన్నది. 8 వేలమంది ఆర్. టి. సి. కార్మికులు అధికధరల ఎలవెన్సు కోరుతూ నోటీసు యిచ్చారు. ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించడానికి బదులు, ఆర్ టి సి. పనివారు సమ్మెచేస్తే పోలీసులను ప్రయోగించి సమ్మెను భగ్నం చేస్తామనీ, వేరే పనివారిని పెట్టి పని చేయిస్తామని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి అవలంబించవలసిన వైఖరి ఇదేనా?

కొత్తగా వేతనాలబోర్డుతోసహా మొత్తం 14 వేతనాల బోర్డు లున్నాయి సర్వాయ కార్మిక్కులలో వేతనాల బోర్డు సిఫారసులను అమలు జరపడానికి నిరాకరించింది ప్రభుత్వం వీరిచేత అమలు జరిపించలేక పోయింది. అదే విధంగా అనేక త్రైపాక్షిక సమావేశ నిర్ణయాలు కూడా అమలు జరుపకుండా దాటి వేయబడుతున్నాయి. ఈ విధంగా ప్రభుత్వం పెట్టుబడిదారీ అనుకూల విధానాన్ని కార్మికవర్గ వ్యతిరేక విధానాన్ని అనుసరించుతూంది. కనీస వేతనాల చట్టం అమలు చేయడంలో కూడా ప్రభుత్వం విఫలమయింది.

ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి

ప్రభుత్వ యంత్రాంగంలో అసమర్థత, అవినీతి ఇక చెప్పనవసరంలేదు. నెల్లూరుజిల్లాలో నాదెళ్ళవారు వరకం 8 లక్షల 80 వేల వ్యయంతో నిర్మించడానికి మంజూరైంది. కాని కొన్నాళ్ళ తరువాత ఆ ప్రాజెక్టు స్థలాన్ని మూడువర్షాలుగుడు ఎగువకుమార్చాలని నూతనరాగా సూపరింటెండింగ్ ఇంజనీయర్లు వారికంత జరిపి ఆ స్థలం మార్చు ఏమీ లాభదాయకాదని చెప్పారు కాని మంత్రి నసేమీ మార్చవలసిందేనన్నారు ఇందువలన రు. 58 వేలు నష్టంవచ్చింది దీనిని ఎక్కించుటు జనరల్ సివిలిస్కలో ఉదహరించారు నిరర్థకమైనఅనేక పథకాలను మంజూరు చేస్తున్నారు. ఇందుకు రాజకీయప్రయోజనాలే ముఖ్యకారణం. దొక్కాలకాల్వకు రు 6 లక్షల వ్యయంకాగల పథకం మంజూరు చేశారు. అదనంగా అందువల్ల సాగులోనికి వచ్చేభూమిలేదు. అదేవిధంగా దుగుడుకుర్తి రాళ్ళవాగు పథకాలు కూడా అదనపు సాగుభూమిలేకపోయినా మంజూరు చేయబడినాయి.

అనంతపురంజిల్లా గుత్తి తాలూకాలో 18 లక్షలు విలువచేసే పులూవాక పథకం మంజూరు చేయబడింది. ఈ సంవత్సరం రు. 6 లక్షలు మంజూరు చేశారు. కాని అకస్మాత్తుగా దానిని ఆపుజేశారు.

పి. డబ్ల్యు. శాఖలో ప్రమోషన్లు యివ్వడంలో అనేక మంది సీనియర్లను పక్కకు నెట్టి ప్రమోషన్లు ఇస్తున్నారు.

ఇందుకు శ్రీ పి. ఆర్ గోపాలకృష్ణారెడ్డి, ప్రమోషను కొద్ద అక్రమాలకు 80 మంది న్యాయాధ్యక్ష తీసుకున్నారు.

ఖిలాయ్‌లో నాల్గవ ఉక్కు బట్టీ

ఈ నెల 8 న ప్రారంభం

రాయపూర్, డిశెంబరు 1

ఖిలాయి ఉక్కు కర్మాగారం నాలవ ఉక్కుబట్టీకి ఈ నెల 8 వ తేదీన ప్రారంభోత్సవం జరుగుతుందని ఖిలాయి ఉక్కు కర్మాగారం జనరల్ మేనేజర్ శ్రీ ఇంద్రజిత్‌సింగ్ చెప్పారు.

నాల్గవబట్టీ 12 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబడింది, ఇది రోజుకు 2 వేల టన్నుల దుక్కజనువును ఉత్పత్తిచేస్తుంది.

సోవియట్ దౌత్యకార్యాలయ మంత్రి, సోవియట్‌నుండి ఇద్దరు అత్యున్నతాధికారులు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొనడానికి రాగలరని కూడా శ్రీ సింగ్ చెప్పారు

శ్రీ సింగ్ ఖిలాయ్‌వద్ద నేడు పత్రికా సమావేశంలో ప్రసంగిస్తూ ఈ నాలవ ఉక్కుబట్టీ ఇప్పటున్న మూడు ఉక్కుబట్టీల కంటె అన్ని విధాలా అధునాతనమైన దన్నారు

5 వ ఉక్కుబట్టీ నిర్మాణానికి సంబంధించిన పథకం ఏవి యావత్తు పూర్తియయినట్లు కూడా ఆయన చెప్పారు అయితే వచ్చే సంవత్సరం చివరి మూడునెలలలోగా 5 వ బట్టీ నెలకొల్పడము జరుగుతుని కూడా తెలియజేశారు.

ఇతర ఇంజనీయర్లను ప్రక్కకునెట్టి ఈయనకు ప్రమోషన్ యిచ్చారు. ఇటీవల 12 మంది జూనియర్ ఇంజనీయర్లకు ప్రమోషన్లు యిచ్చారు. కాని యిందులో సీనియారిటీ ఏమాత్రం పరిగణన లోకి తీసుకోలేదు

నాగార్జునసాగర్ వద్ద కుడివైపు కాల్టుకొని పోవడానికి వరద ఉధృతంగారావడమే కారణమని మంత్రులు ప్రకటించారు. కాని దానికు చేరువగా కట్టడం ప్రమాదానికి అసలు కారణమని విచారణకు నియమించబడిన ఇంజనీయర్లు నిర్ధారణనివ్వనిచోటలెలుస్తున్నది. అయినప్పటికీ ఈ వంతెన స్థల నిర్దేశానికి నిర్మాణ పథకానికి బాధ్యులెవరు? ఈవిషయం తేల్చాలి విజయవాడవద్ద కృష్ణానదికి వచ్చిన అత్యున్నత వరద మట్టం 23 7 అడుగులు కాని ఈ సంవత్సరం 21 అడుగులు మాత్రమే వచ్చిన విషయం గమనించాలి.

అశ్రిత పక్షపాతం, బంధుప్రీతి రేపు నాగార్జున సాగర్‌కు విపత్కరంగా పరిణమించవచ్చు. అక్కడ కంట్రాక్టరు, ఇంజనీయర్లు కలిసి ఎమ్మెల్సీ నంస్థగా వ్యవహరించుతున్నట్లు కనబడుతూంది. ఒకోసారి కంట్రాక్టర్లదే నిర్ణయక పాత్ర అవుతుంది. పట్టుకుంటే అధికారం వారే చెలాయిస్తున్నారు నాగులేరు ఆక్విడక్టు నిర్మాణానికి ఒక కాంట్రాక్టరును ఇంజనీయరు అమోదించలేదు. ఫలితం ఏమంటే ఆ ఇంజనీయరును అక్కడనుండి వ్యక్తి చెప్పారు.

మాదర్ల సిమెంటు ఫ్యాక్టరీనుండి నాగార్జున సాగర్‌కు వినియోగిచుతున్న సిమెంటు నరియైన ప్రమాణం కలిగి ఉన్నదో లేదో ఇంత వరకు నిర్ధారణ కాలేదు ప్రాజెక్టు భవిష్యత్తుతో ఎక్కువ దీనిమీదనే ఆధారపడి ఉంది.

బ్రాస సర్వసత్య సమావేశంలో పాల్గొనేందుకు మలాని ప్రధాని హేస్టింగ్సు దాండా న్యాయాధ్యక్ష తీసుకున్నారు.

కేరళలో ప్రతిపక్ష ఐక్య సంఘటన

ముస్లింలీగ్‌తో తాము ఎట్టి పొత్తు పెట్టుకోబోమని పోటీపార్టీ ప్రకటన

క్విలన్, డిసెంబరు 2

కేరళ కమ్యూనిస్టుపార్టీ పోటీపార్టీ, రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ, అభ్యుదయశీలురైన ఇండిపెండెంట్లు కలిసి ఏర్పాటు చేస్తున్న ఐక్య సంఘటన ముస్లింలీగుతో ఎలాంటి ఎన్నికల పొత్తు పెట్టుకోబోదని ఐక్యసంఘటన ప్రతినిధి ఒకరు నేడిక్కడ స్పష్టం చేశారు.

ఐక్యసంఘటన నిర్మాణానికి సంబంధించిన చర్చలన్నిటి విషయాలను నిన్న ఇక్కడ జరిగిన సమావేశంలో చర్చించారు ఆ సమావేశంలో కమ్యూనిస్టుపార్టీ తరఫున శ్రీయుతులు టి. వీ నారాయణన్‌నంబియార్, ఎస్. కుమారన్, పోటీపార్టీ తరఫున అకోడన్ రామన్, రివల్యూషనరీ సోషలిస్టుపార్టీతరఫున శ్రీకృష్ణన్ నాయర్, దివాకరన్, అభ్యుదయ శీలురైన ఇండిపెండెంట్లు శ్రీయుతులు వి. ఆర్. కృష్ణయ్యర్, ఎ. గంగాధరన్, రఘవా శేషన్ గార్లు పాల్గొన్నారు.

ముస్లింలీగ్‌తో తాము ఎట్టిపొత్తు పెట్టుకోబోమని పోటీపార్టీలన్నిటిసమావేశంలో స్పష్టంగా చెప్పినట్లు ఐక్యసంఘటన ప్రతినిధి వెల్లడి చారు.

ఐక్య సంఘటన ప్రతినిధులు, ఐక్య సంఘటనకు అనోదకరమైన ఇండిపెండెంట్ అభ్యర్థులు మొత్తం స్థానాలన్నింటిలోను పోటీ చేస్తారని ఆయన వివరించారు.

కనీస కార్యక్రమం ప్రాతిపదికపై ఐక్య సంఘటనలో చేరేదీ లేనిదీ. ఐక్యసంఘటన ప్రభుత్వంలో పాల్గొనేదిలేదీ స్పష్టంగా తేల్చి చెప్పవలసిందిగా సంయుక్త సోషలిస్టుపార్టీని తాము కోరగలమని ఆయన వెల్లడించారు.

ఐక్య సంఘటన సమావేశం తిరిగి డిసెంబరు 8 వ తేదీన ఎర్నాకులంలో జరుగుతుంది. ఆ సమావేశంలో ఏపార్టీకి ఎన్నెన్ని సీట్లు కేటాయించవలసిందీ నిర్ణయిస్తారు.

ఆళ్ళగడ్డలో కలరా

ఆళ్ళగడ్డ, నవంబరు 28

కర్నూలుజిల్లా ఆళ్ళగడ్డలో నవంబరు 27న 20 మందికి కలరా సోకింది. వారిలో ఆరుగురు మరణించారు. పంచాయతీ కానిటీ యిన్‌స్పెక్టరు రెండు మానుషుల క్రిందట దోనకొండ బదిలీ అయ్యారు. ఇంతవరకూ ఆ స్థానం ఖాళీగా వుంది. నవంబరు 29 న ముగురికి తగిలింది. పంచాయతీవారు కలరా నిరోధక త



CURRENT IMPORTANT

V. I. Lenin on Proletarian Internationalism
A. AZIZYAN

"Workers of the world, unite!" is the battle cry of the Communists the world over. Lenin's contribution to the idea of proletarian internationalism is immense and is of utmost importance in the present situation. Rs 0.30

International Meeting of the Communists – is the way to Unity

This text of the letter of the CPSU Central Committee to the Central Committee of the Chinese Communist Party (June 15, 1964) rebutts the Chinese arguement against an International Communist Meet and stresses its importance for preserving the unity of the international Communist movement. This is a Novosti Press Agency publication

(Postage Extra) Rs. 0-15

For Copies:

Visalaandhra Publishing House,
Visalaandhra Buildings, VIJAYAWADA-4.
Visalaandhra Book House,
Sultan Bazar, HYDERABAD

ADMARK-64

'కడుపుమండిన ప్రజలెంతో కాలం శాంతి,సహనాలనుప్రదర్శించలేరు'

లోక్‌సభలో సంపదపన్ను సవరణ బిల్లుపై చర్చకు టి. టి. కె. సమాధానం

లాభార్జనపరుల పేరాస మూలంగానే ధరలు మిన్నంటుతున్నవని అంగీకారం

న్యూఢిల్లీ, డిసెంబరు 1

కడుపుమండే వాళ్ళు శాంతి, భద్రతలను పాటించడం కష్టమనీ దేశంలో ఈ నాడు ఆర్థిక పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా వుందని ఇదే పరిస్థితి మరికొంత కాలంపాటు కొనసాగితే అరాచకం తప్పదని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి నేడు లోక్‌సభలో అంగీకరించారు.

పన్ను ఎగవేతను శక్తి వంతంగా అరికట్టడం కోసం ఆదాయపు పన్ను చట్టానికి అనుగుణంగా సంపద పన్ను చట్టాన్ని సవరించే నిమిత్తం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిల్లుపై జరిగిన సాధారణ చర్చకు సమాధానమిస్తూ శ్రీ కృష్ణమాచారి పై విధంగా హెచ్చరించారు

దొంగడబ్బు వ్యవహారాన్ని అదుపులో పెట్టి గట్టిన ప్రోత్సహ ఒకటి రెండేళ్ళలో ప్రభుత్వానికి చేకూరగలదని తాము ఆశిస్తున్నట్టు ఆయన వెలువిచ్చారు.

ఈ బిల్లులో న్యాయ శాస్త్రసూత్రాలు బాగా అవుతున్నట్టు స్వతంత్రపార్టీ సభ్యులు పెడుతున్న పెడబొబ్బలను ప్రస్తావిస్తూ శ్రీ కృష్ణమాచారి యిలా అన్నారు:

దేశంలో ఈనాడు ఆర్థిక పరిస్థితి చాలా ప్రమాదకరంగావుంది. ఈ పరిస్థితి ఇలాగే మరికొంతకాలంపాటు కొనసాగితే అరాచకం తప్పక పోవచ్చు కడుపుకాలుతున్నవాడు శాంతి భద్రతలను పాటించడం కష్టం"

సంపద్విలసిత సమాజాన్ని నిర్మించడం యిప్పుడు మన లక్ష్యంకాదు ఎదుకంటే, ఆ లక్ష్యసాధన యిప్పట్లో సాధ్యం కాదు కనుక దేశార్థిక జీవితాన్ని తారుమారు చేయగల స్థితిలో వున్న స్థితిపరుల ధనార్జన పేరాశ అరికట్టాలని మాత్రమే ఇప్పుడు ప్రభుత్వం చూస్తున్నది.

ప్రభుత్వోద్యోగులు కార్మికులు అధిక ధరల అలవెన్సును పెంచమని కోరుతున్నారు వారేదో తమ జీవన ప్రమాణం పెంచుకోవడానికి ఆ కోర్కె కోరడం లేదు. పెరిగిన జీవన వ్యయాన్ని తట్టుకోవడానికి మాత్రమే వారాకోర్కె కోరుతున్నారని శ్రీ కృష్ణమాచారి వివరించారు.

సమాజంలోని కొందరిలో లాభార్జన దాహం విపరీతంగా పెరిగి పోయినందువల్ల ధరలు మిన్నంటుతున్నాయి ఇప్పుడు మన దేశంలో 'డిమాండ్ అండ్ సప్లయి' అనే సూత్రం పనిచేయడం లేదు. ఆటవిక ధర్మం మాత్రమే ఈనాడు చలామణిలో వున్నదని శ్రీ కృష్ణమాచారి ఉద్ఘాటించారు.

పన్నుల వసూలువిషయంలో కొంతమెరుగు కానవస్తున్నదని తెలుపుతూ, గత బడ్జెట్‌లో ప్రత్యక్ష పన్నులు రు 440 కోట్లు వసూలు కాగలవని అందనా వేయగా, ఇప్పటికే రు 513 కోట్లు వసూలు చేయబడినవని ఆయన వెల్లడించారు.

మసానీ దాడి

ఈ బిల్లుపై చర్చను స్వతంత్రపార్టీ ఉప నాయకుడు శ్రీ యస్. ఆర్. మసానీ ప్రారంభించారు ఆనుమానితుల యిళ్ళపై దాడిచేయడానికి ఈ బిల్లు ప్రభుత్వానికి అధికారమిస్తూన్నదనీ, ఇది 'నాజీ ఎడ్డతిని కమ్యూనిస్టు పద్ధతి' పోలివున్నదని ఆయన గోం పెట్టారు.

దానిపై కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ హిరేన్‌ముఖర్జీ మాట్లాడుతూ "బడా వ్యాపారస్తుల చేతిలో జాతీయ ఆర్థిక విధానాన్ని పెడితే ఇక మన దేశాన్ని అతలాకుతలే కాపాడాలి' అని వ్యాఖ్యానించారు.

ఈ బిల్లును కమ్యూనిస్టులు, కాంగ్రెసువారు బలపర్చారు. పన్ను ఎగవేస్తున్నవారిలో పెద్దపెద్ద వాళ్ళను వదిలేసి, చిన్నవాళ్లను ప్రభుత్వం పట్టుకొంటున్నదని ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు.

ఈ బిల్లును సిపాయిల సంఘానికి వివేదించాలని జనసంఘ సభ్యులు కోరారు.

ఈ బిల్లుపై చర్చ యింకా ముగియలేదు.

దొంగవ్యాపారులను శిక్షించే బిల్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 1

నిత్యజీవితావసర వస్తువులలో దొంగ వ్యాపారం సాగించేవారిని ఎక్కడికక్కడ శిక్షించడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం ఈ మధ్య జారీచేసిన ఆర్డినెన్సును శాసనబద్ధం చేయడానికి ఒక బిల్లును నేడు లోక్‌సభలో ప్రవేశ పెట్టారు.

నిత్యజీవితావసరవస్తువుల వ్యాపారంలో దట్టవిరుద్ధ తర్కాలకు అనేకమంది పాల్పడుతున్నారని విమర్శ ప్రజలనుంచి పెద్దఎత్తున రావటంవల్ల ఈ చర్యకు ప్రభుత్వం ఉపక్రమించవలసి వచ్చిందని ఈ బిల్లు లక్ష్యాలను, కారణాలను వివరించే పీఠికలో పేర్కొన్నారు.

ఈ బిల్లును కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం తరపున వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్ సభలో ప్రవేశ పెట్టారు.

వైమానికోద్యోగులచే జీతాల నిరాకరణ

తమ కోర్కెలపట్ల ప్రభుత్వం సాచివేత విధానం అవలంబిస్తున్నందుకు నిరసన

న్యూఢిల్లీ, డిసెంబరు 1

దేశంలోని పౌర విమానశాఖకు చెందిన ఉద్యోగులందరూ తమ కోర్కెలను అంగీకరించడంలో ప్రభుత్వం చేస్తున్న జాప్యానికి నిరసనగా నేడు జీతాలు తీసుకోవడానికి నిరాకరించారని కేంద్రప్రభుత్వోద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. మధుసూదన్ ప్రకటించారు.

దేశ వ్యాపితంగా జరిపిన ఈ జీతాల నిరాకరణలో నూటికి నూరుమంది ఉద్యోగులు పాల్గొన్నారు. ఢిల్లీలోని వేయిమంది ఉద్యోగులలో శేషలు 7 మంది మాత్రమే తమరోజున సేవలను తీసుకున్నారు అని ఆయన చెప్పారు.

ప్రభుత్వం తమకోర్కెలను త్వరలో పరిష్కరించాలని పక్షంలో పౌర విమానశాఖ ఉద్యోగుల ఆందోళన కార్యక్రమం చేపట్టగలరని కూడా ఆయన అన్నారు.

వంతదారను ఎగుమతి చేయటం ద్వారా రూ 1118 కోట్ల విలువగల విదేశమారక ద్రవ్యాన్ని భారతదేశం సంపాదించ గల్గిందని లోక్‌సభలో శ్రీ తగర్ అన్నారు.

ఆహార కార్పొరేషన్ బిల్లుపై రాజ్యసభ చర్చ

బిల్లును స్వతంత్రపార్టీ వ్యతిరేకత

న్యూఢిల్లీ, డిసెంబరు 1

ఆహార కార్పొరేషన్ బిల్లుపై రాజ్యసభలో రెండవ రోజు జరిగిన చర్చలో స్వతంత్రపార్టీ నాయకుడు తన్న మిగతా సభ్యులంతా బిల్లుకు హర్షం ప్రకటించారు.

నేటి చర్చలో భూపేష్‌గుప్త (కమ్యూ.), ప్రొఫెసర్ బీహారీలాల్ (యస్ యస్. పి) శ్రీ ఆనంద్‌చంద్ (స్వతంత్ర) మొదలగువారు పాల్గొన్నారు.

శ్రీ ఆనంద్‌చంద్ బిల్లును వ్యతిరేకిస్తూ, కార్పొరేషన్‌ను గుత్తప స్థగా మార్చరాదనీ, ఇతర వ్యాపారులతో పోటీచేస్తూ ఆహార ధాన్యాల క్రయ విక్రయాలుచేసే సంస్థగా వుండాలనీ అన్నారు.

ప్రభుత్వ వ్యాపారసంస్థకు టోకు వ్యాపారులకు మధ్య సహజీవనం వుండాలనే అభిప్రాయాన్ని ప్రభుత్వం విస్తరించాలని శ్రీ భూపేష్‌గుప్త కోరారు.

వినిమయదారులు చెల్లించే ధరలో అధిక భాగం ఉత్పత్తిదారులకు చెందేలా ప్రభుత్వం జాగ్రత్త వహించాలని బిల్లుపై మాట్లాడిన వక్తలు సూచించారు.

వ్యాపారులు అధిక ధరలు పెట్టి ధాన్యాన్ని తమ స్వాధీనం చేసుకోకుండా ప్రభుత్వం అరికట్టాలని కోరారు.

ఆహార ఉత్పత్తి వినిమయాలలో ప్రభుత్వానికి ఇతోధికాధికారం వుండాలని శ్రీ చినాయ్ (కాం) కోరారు.

మంత్రి యింటిపై దాడిలో కేంద్ర గూఢచారిశాఖ రు. 30 లక్షలు పట్టుకొన్నదా?

ఆంధ్ర రాజధాని నగరంలో వ్యాపించిన బలమైన వదంతులపై శాసనసభలో ప్రస్తావన

[విశాలాంధ్ర విశేషకరి]

హైదరాబాద్, నవంబరు 30

ఒకమంత్రి యింటిపైన కొందరు ఉన్నతోద్యోగులు యిళ్ళపైన అర్ధరాత్రి వేళ దాడిచేసి దాదాపు 30, 40 లక్షల దొంగ డబ్బును కేంద్ర ప్రభుత్వ అవినీతి నిరోధక శాఖవారు పట్టుకున్నట్లు నగరంలో బయలుదేరిన బలమైన వదంతులు నేడు శాసనసభ సమావేశంలో కూడా ప్రతిధ్వనించాయి.

శ్రీ రామచంద్రరావు దేశపాండే నేడు శాసనసభలో "ఒక వారపత్రిక" ఈ దాడి గురించి ప్రచురించిన సమాచారాన్ని చదివి వినిపించి దీనిపై ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేయాలని, కోరారు.

అందుపై స్పీకరు శ్రీ వి. వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ, ఇటువంటి వాటిపై సమాచారం యివ్వడానికిగూడా తాను అనుమతిందనని ప్రకటించారు. సభ్యులు ఈ విషయంపైన్వల్ప కాల వ్యవధి ప్రశ్న కాని, ప్రభుత్వ దృష్టికి తెచ్చే ప్రతిపాదన కాని యివ్వదచ్చు నన్నారు.

ఇటువంటి చిత్ర వార్తలను' సభ్యులు నమ్మరాదని ముఖ్యమంత్రి అన్నారు

ఈ వదంతులు హైదరాబాద్-సికింద్రాబాద్ జంట నగరాలలో అన్ని వర్గాల ప్రజలలోను విపరీతంగా సాగుతున్నాయి ఒకానొక మంత్రి తన దాడుల గురించి ముఖ్యమంత్రి వద్దకువెళ్ళి, రాష్ట్ర కాంగ్రెస్‌సంస్థలో చాలా ఉన్నత స్థానంలో ఉన్న ఒక బాధ్యుడు ఈ వదంతులను వ్యాపింపజేస్తున్నాడనీ, జిల్లా రాజకీయాల్లో చాలాకాలంగా తనకు ప్రత్యర్థిగా ఉండటం వలననే ఆ విధంగా చేస్తున్నాడనీ, అందుచేత ఈ పుకార్ల గురించి ముఖ్యమంత్రి విచారణ జరిపించవైనా జరిపించాలి లేదా ఎంత ఉన్నత స్థానంలో ఉన్నవారైనా ఇటువంటి దుష్ప్రచారం చేయకుండా ఆయన్ను తగుతర్య తీసుకోవాలి అని కోరినట్లు తెలుస్తోంది.

ఆంధ్ర రాజధానీ నగరంలో ఒక మంత్రి యింటిపై అర్ధరాత్రి దాడి జరిపి అనేక లక్షల దొంగ డబ్బు పట్టుకొన్నట్లు విజయవాడ పట్టణంలో ఎవరికైనా వదంతులు వ్యాపించాయి.

పార్లమెంటు వేరు ప్రభుత్వం వేరు

రెండూ ఒకటయితే విషాదాంతం అవుతుందని లోకసభ స్పీకర్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, డిసెంబరు 1

పార్లమెంటూ ప్రభుత్వమూ రెండూఒకటే అయ్యే పక్షంలో అది విషాదాంత సంఘటన కాగలదని లోక్‌సభ స్పీకరు సర్దార్ హుకుం సింగ్ నేడు లోక్‌సభలో అన్నారు.

శాసనసభ, న్యాయస్థానంహక్కులవిషయంలో తుది నిర్ణయం చేయవలసినది పార్లమెంటేనని, ప్రభుత్వం కాదని న్యాయశాఖామంత్రి శ్రీ సేన్ చేసిన ప్రకటనపై కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. హనుమంతయ్య అభ్యంతరం తెలిపాడు. దీనిపైవ్యాఖ్యానిస్తూ స్పీకర్ పై విధంగా అన్నారు.

శ్రీ హనుమంతయ్య: ప్రభుత్వానికి మెజారిటీ వుంది గనుక ప్రభుత్వమే పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహిస్తుంది.

స్పీకరు పార్లమెంటూ, ప్రభుత్వమూ రెండూ ఒకటేనని మీ అభిప్రాయమా? ఈ రెండూ ఒకటే అయ్యే పక్షంలో విషాదాంత సంఘటన మాత్రమే అవుతుంది.

నేడు సముద్రం ప్రాణెత్తుని నార్లవ ప్రణాళికలో చేర్చే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదని శ్రీ విద్యానంద కనుంగో నేడు రాజ్యసభలో తెలియచేశారు.

నిమిషానికి
యిరువైవేల
కంటే
యెక్కువ సార్లు...



అనగా ప్రతి నెల సుమారు తొంబై కోట్ల చార్‌మినార్ సిగరెట్లు అమ్మకమగుచున్నవి! అవును. నిజంగా ఇండియాలో ప్రజాదరణ పొందిన సిగరెట్ చార్‌మినారే—ఎక్కువగా కూడా! ఎందుకనగా, చార్‌మినార్ యొక్క అసమానమైన సువాసన, అద్వితీయమైన రుచితో యితర సిగరెట్టేదియు సాటిరాదు. వజీరు సుల్తాను టుబాకో కంపెనీవారు దానిని యేవిధముగా చేయుచున్నారో తెలుసా! నాణ్యమైన పొగాకుతో, ప్రత్యేకమైన పద్ధతులతో, నిపుణులైనవారు ప్రావీణ్యతతో తయారు చేయుటవలననే! ఈ ఫేక్టరీ అగ్నేయాసియాలో చాలా పెద్దది.

ప్రవీణులు చార్‌మినార్ కోసం ప్రత్యేకంగా పండించిన నాణ్యమైన పొగాకును దెంచుకొనెదరు. నేర్పరులైన పనివారు ఆకులను తీయుదురు. శాస్త్రజ్ఞులు లేబరేటరీలో ప్రతి పెండెను పరీక్షించెదరు. త్రిపక్వమొనరించిన పొగాకును నిపుణులు మిశ్రమం చేయుదురు. తరువాత, ప్రత్యేకముగా చార్‌మినార్‌కు మాత్రమే నియమించబడిన ఆదనపు విధానము జరిపించెదరు అటు పిమ్మట, చేతితో కాకుండ, నిమిషానికి యిరువైవేల సిగరెట్లు తయారుచేసే ఆటోమేటిక్ యంత్రాలలోనికి ఆ పొగాకునంతా పంపెదరు

చార్‌మినార్ వంటిది వేరొకటి లేదు—భారతదేశంలో ఘనమైన సిగరెట్.

ది వజీరు సుల్తాను టుబాకో కంపెనీ లిమిటెడ్
భారతదేశమందు ఘనత వహించిన సిగరెట్ నిర్మాతలు!
CASGRAND 764



సంపాదకవర్గం కాట్రగడ్డ రాజగోపాలరావు (అధ్యక్షులు) ఏటుకూరు బలరామమూర్తి, తుమ్మల వెంకటరామయ్య. విశాలాంధ్ర విద్యాపరిమితికరపుత ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు. స్వతంత్ర ఆంధ్ర ప్రింటర్స్, విజయవాడ-4